TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL
LIBRARY
OU_206219
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

కీర్తిశేషుడు

భూలాబాయి దేశాయి

గ్రంథకర్త:

గోపరాజు వెంకటానందం.

ప్రచురణ:

శ్రీసత్యనారాయణ పబ్లిషింగ్ హౌస్

రాజమండ్రి

1946

[వెల రు 0-8-0

వెల]

అంకితం

అజాద్ హింద్ ఫౌజు వీరులకు

రాజమహేంద్రవరమున

శ్రీ వేణు ఆర్టు ప్రింటింగు వర్క్సునందు

ముద్రింపబడియె.

ఈగ్రంథ రచనకు తోడ్పడిన పత్రికలు.

ఆంధ్రిపత్రిక.

ఆంధ్రిపత్రిభ.

కృష్ణాపత్రిక.

జన్మభూమి.

గ్రంథకర్త

శ్రీగోపరాజు వెంకటానందంగారి జననం ది 19-2-1919. స్వగ్రామం నిడదవోలు. ఉత్సాహముగల యువకులు. వీరు గ్రంథాలయోద్యమంలో రెండుసంవత్సరాలు, హరిజనోద్యమంలో సుమారు ఆరుసంవత్సరాలు పనిచేశారు. నిడదవోలులో పట్టణ యువజన సంఘమును స్థాపించి, దానికి చాలకాలము కార్యదర్శిగా పనిచేసిరి. యువజన సంఘం తరపున "యువజన" అను వాఙ్మయమాసపత్రికను పెట్టి చాలకాలము దానికి సంపాదకులుగా నుండిరి.

వీరు పత్రికలద్వారా ఆంధ్రలోకానికి చిరపరిచయులే. ఆంధ్రదేశములోని సుప్రసిద్ధ పత్రికారచయితలలో వీరొకరు. పస్తుతం ఆంధ్రపత్రిక. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికావిలేఖరులు. పత్రికారచయిత హోదాలో వీరు అనేకమంది అఖిల భారతనాయకులతో యింటర్వ్యూలు జరిపారు వీరు యిదివరలో చాలగ్రంథములు రచించి ఆంధ్రలోకాని కర్పించారు. వీరువ్రాసిన "పరిపంచవీరులు" కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో మెట్రిక్యులేషను పరీక్షకు రెండుసంవత్సరాలు పాఠ్యగ్రంథంగా పెట్టారు. వీరురచించిన గాంధీమహాత్ముని జీవితం డాక్టరు పట్టాభివంటి పరిముఖుల మన్ననలను పొందింది. సామ్యవాద భావాలుగల చక్కని రచయిత.

"పబ్లిషర్సు"

ముందుమాట.

స్వాతంత్ర్యయుద్ధానికి ఆయుధంచేబట్టి యుద్ధంచేయుసైనికు లెంత అవసరమో, ఆసైనికులకు మందుగుండునామాను తయారుచేసి యిచ్చేవారు, ఆహారపదార్థాలు తయారుచేసియిచ్చేవారు కూడా అంతేఅవసరం. ఇరువురుచేసేది దేశసేవయే.

ఆవిధంగానే స్వాతంత్ర్య యోధులలో, ఉరికంబాలెక్కేవారు, జైళ్ళకువెళ్ళేవారు కొందరుంటే, తమరచనలద్వారా ప్రజలను స్వాతంత్ర్యరంగానికి ఉద్రేకపరిచే రచయితలు, వైద్యసహాయముచేసే డాక్టర్లు, న్యాయసాధనలలో స్వాతంత్ర్యయోధుల సేవనుఉద్ఘాటిస్తూ వాదోపవాదాలు చేసేన్యాయవాదులు కొందరున్నారు.

అలాంటి స్వాతంత్ర్య యోధుడైన న్యాయవాది బూలాభాయి జీవాంజీ దేశాయి జీవితం యిది.

శ్రీ
భూలాబాయి దేశాయి

ఆతడొక సుప్రసిద్ధ న్యాయవాది.—రాజకీయవేత్త—దేశభక్తుడు—సత్యాగ్రహి—శాసనసభానాయకుడు.—హిందూముస్లింసఖ్యతాసంధాత. ఆతడే భూలాభాయి దేశాయి.

ఈ దేశాయి కొరకే నేడు భారత ప్రజాకోటి అంతా పరితపిస్తున్నది. ఈన్యాయవాదికొరకే భారతరాజకీయ ఖైదీలంతా తమ అండపోయిందని విచారిస్తున్నారు. ఈరాజకీయనేత్త కొరకే, తమకు రాజకీయశాస్త్రములోని సలహాలనిచ్చే సలహాదారుడు చేజారిపోయినాడని రాజకీయవేత్తలంతా నిస్పృహులైనారు. శాసనసభా మర్యాదలునేర్పే ఒకమహావ్యక్తి లేకపోయాడేయని శాసనసభికులంతా కండ్లనీరు పెట్టింది ఈదేశాయికొరకే. దేశం చాలాక్లిష్టసమయంలో మంచిమేధావియైన ఒక గొప్పనాయకుని కోల్పోయిందని ప్రతివారు వగచింది ఈభూలాభాయికొరకే.

అయితే, ఒక వ్యక్తికొరకు దేశంలోని యింతమంది దుఃఖిస్తూ యున్నసమయంలో, భారతప్రజలను పరిపాలించే పరపరిభుత్వం బహుశాశామన "పరితపక భయంకరుడు" చల్లగా జారిపోయాడు అనే చంకలు కొట్టుకోవచ్చు. ఈతనివాగ్ధాటి ముందు నిల్వలేక, శాసనసభలో ఈన్యాయవాది చేసేవాక్ప్రహ

సమాధానమేమివ్వాలో తెలియక, తెల్లబోతూ నిలబడే పరిభ్వసభ్యులు "భళీ" యని సంతోషించవచ్చు. కాని భారత దేశం మాత్రము ఈవ్యక్తిని ఎన్నటికీ మరచిపోలేదు.

జ న న ం.

ఆయన పూర్తిపేరు భూలాభాయి జీవంజీదేశాయి. భూలాభాయి దేశాయి 1877 సంవత్సరం అక్టోబరు 13 వతేదీని సూరతుజిల్లాలోని బలూస్సారు గ్రామంలో ఒక గౌరవ కుటుంబమున జన్మించెను. బలూస్సారు గ్రామం బార్డోలీ సమీపంలోనే యుంది చరిత్రాత్మకమైన సత్యాగ్రహంద్వారా బార్డోలీ భారతదేశమందేగాక పరిపంచమంతటా ప్రఖ్యాతిబడసింది. భూలాభాయి కుటుంబమే అనలు న్యాయవాదుల కుటుంబము. ఈతని తండ్రి గవర్నమెంటుప్లీడరు. వీరు ఆనవిల్ అనే ఒక గుజరాతు సద్బ్రాహ్మణ వంశానికి చెందినవారు.

వి ద్యా భ్యా స ము.

భూలాభాయి పల్లిటూరి చదువుముగిసినతర్వాత ఉన్నత విద్యాభ్యాసంకోరకు బొంబాయి ఎలిఫిన్‌స్టన్ కళాశాలలో జేరి పరిభమశ్రేణిలో పట్టభద్రుడయ్యెను. ఐ. సి. యస్. పరీక్షకు వెళ్ళినచో పరిభుత్వమువారు స్కాలరుషిప్పు కూడాయిస్తామన్నారు. కాని కుటుంబపరిస్థితులు అనుకూలంగా లేకపోవుటచే ఆ అవకాశాన్ని నిరాకరించాడు. తర్వాత ఎం. ఏ. పరీక్షప్యా

సయి, కొంతకాలము అహమ్మదాబాదులోని గుజరాతు ఆర్థిక చరిత్రశాస్త్రీలకుకళాశాలలోని ఆచార్యుడుగా పనిచేసెను.

ఉద్యోగం.

అదేమి విచిత్రమోగాని ప్రపంచవిఖ్యాతిబొందిన భారత జాతీయనాయకులలో చాలామంది మొదటిబడిపంతులు ఉద్యోగముచేసినవారే. ఉపాధ్యాయ వృత్తిలోయున్న గొప్ప విశేషమేమంటే ఆవృత్తిలో పనిచేయువానికి గొప్పవాదనాశక్తి మాత్రము పట్టుబడ్డుంది.

ఈ ఉపాధ్యాయ వృత్తిలో భూలాభాయి రెండు సంవత్సరములు పనిచేసెను. బహుశా భూలాభాయికి ఉపాధ్యాయ వృత్తిలో విసుపుజనించి దేమో—లేక అతనికిప్పుడే అంతరాత్మ ప్రభోధమువల్ల తెలిసిందేమో—తనకి ఉద్యోగముశాశ్వతము కాదని. విద్యార్థులకు ఆచార్యత్వము వహించడంకంటె భారత ప్రభుత్వ కేలకష్టసాధ్యమైన శాసనసభలో శాసనసభ్యులకు ఆచార్యత్వము వహించవలసియుంటుందని దేశాయి ఆనాడు కలగన్నాడేమో. వెంటనే భూలాభాయి ఉపాధ్యాయవృత్తికి స్వస్తి చెప్పి, తనదృష్టిని న్యాయవాదవృత్తికి మరల్చినాడు. దేశాయి ఈలోగా ఎల్. ఎల్. బి. పట్టముకూడా పొందగల్గెను.

న్యాయవాదవృత్తి.

బొంబాయి హైకోర్టులో ఆయన న్యాయవాదిగా ప్రవేశించి, కర్మాభివృద్ధి చెందుతూవచ్చెను. భూలాభాయి బొం

బాయి హైకోర్టులో కాలిడుసరికి హైకోర్టంతా బారిస్టర్లతో నిండియుంది. భూలాభాయిమాత్రము స్వచ్ఛమైన స్వదేశీన్యాయవాది. అయినప్పటికి ఈతనవాదనా శక్తివల్ల ఈతడు బారులో త్వరగానే ప్రఖ్యాతి గడించగల్లెను. 1923 లో వైస్రాయి కార్యవర్గపదవిని స్వీకరించ వలసినదని ప్రభుత్వము ఈయనను కోరింది. కాని దేశాయిదానిని నిరాకరించెను. అనేకసార్లు హైకోర్టు న్యాయమూర్తి పదవిని కూడాయిస్తామని ప్రభుత్వము దేశాయిని ఆహ్వానించింది. కాని దేశాయి వాటినన్నిటిని కూడా వలదని నిరాకరించెను. పిమ్మట 1926 సంవత్సరములో మాతృము తాత్కాలికంగా భూలాభాయిదేశాయి అడ్వకేటు జనరలు పదవిని స్వీకరించెను.

హోంరూలు ఉద్యమం.

భూలాభాయిదేశాయి రాజకీయరంగంలో అభ్యుదయాభిప్రాయములుగల మితవాదిగా ప్రవేశించాడు. ఈతడు మొదట పనిచేసిన ఉద్యమం హోంరూలు ఉద్యమము. ఈ ఉద్యమానికి మూలస్థంభి డాక్టరు అనిబిసెంటు. కాంగ్రెసులో గాంధీగారి ప్రాబల్యము ఏర్పడకము అనగా 1920 వరకు అనిబిసెంటుగారి హోంరూలు పార్టీ పనులు కార్యక్రమంగా యుండేవి. ప్రజలంతా హోంరూలు ఉద్యమానికి హర్షించారు. దేశంలో చాలమంది నాయకులు ఈ హోంరూలు ఉద్యమాన్ని గ్రామగ్రామానికి తిరిగి ప్రచారం చేయడం మొదలుపెట్టారు. ఈ హోం

రూలు ఉద్యమసిద్ధాంతాలు ఎక్కువగా స్వయంపరిపాలనా పద్ధతిపై నాధారపడి యున్నవి.

ఆంగ్లేయుడు తన ఇంగ్లాండు దేశంలో స్వతంత్రతగా యుండగల్లుతున్నాడో, భారతదేశంలో భారతీయులు కూడా అట్లు స్వతంత్రతగా యుండగల్గాలి.

తమప్రజలచే ఎన్నుకోబడిన వారే పాలకులుగా యుండాలి.

తమప్రజలపైనను, తమ దేశముపైనను భారతీయులు సర్వాధికారములు గల్గియుండాలి.

ఇటువంటి సూత్రములపై నాధారపడి యుండీ హోంరూలు ఉద్యమం.

భూలాభాయిదేశాయి మిగిలిన జాతీయ నాయకులతో బాటు తానుకూడా ఈహోంరూలు ఉద్యమంవల్ల ఆకర్షించబడి, అందులోచేరి, ఆఉద్యమాన్ని ఎంతోపరిచాగంలోనికి తీసుకొని వచ్చాడు. ఈ సమయంలోనే దేశాయికి గాంధీమహాత్ముని, సర్దార్ వల్లాభాయి పటేలుతోను పరిచయం గల్గింది.

బార్డోలీ సత్యాగ్రహం

1928 సం॥ లో జరిగిన బార్డోలీ సత్యాగ్రహము చాల చరిత్రాత్మకమైనది. 1928 సంవత్సరమంతా సైమనుకమీషను బహిష్కరణ హడావుడిలో దేశం నిమగ్నమైపోయియుంది. ఆ తెల్లదొర సైమను దేశంలోని ఏమారుమూలకువెళ్ళినా నల్లా

జండాల ప్రదర్శనమే. అందుకు ప్రతిగా పోలీసు మాడావుడిలు, లాటీచార్జీలు, తుపాకుకాల్పులు జరిగాయి. ప్రభుత్వము ఎన్ని దౌర్జన్యాలు సల్పినా, ప్రజలుమాత్రము 1927 లో మద్రాసులో డాక్టరు అన్సారీగారి అధ్యక్షతను జరిగిన కాంగ్రెసు మహాసభలో తీర్మానించినట్లుగా "సైమనుకమీషను బహిష్కరణోద్యమము" ను అక్షరాలా అమలు జరుపగల్గారు

గుజరాతులో ప్రత్యేకముగా జరిగిన పన్నుల నిరాకరణోద్యమం ఆసంవత్సరంలోనే జరిగింది. 1928 సంవత్సరంలోనే బార్డోలీలో రీసెటిలు మెంటు విషయంలో పన్నుల నిరాకరణబాగుగాసాగింది. ఈపన్నుల నిరాకరణ సంధర్భంలో అప్పుడు జరిగిన ప్రభుత్వ నిరంకుశత్వము వర్ణింపనలవికాదు. తర్వాత 1930 లో గాంధీ–ఇర్విను ఒడంబడిక జరిగింది. తర్వాత గాంధీగారికి లండనులో జరిగే రెండవ రౌండుటేబిలుకాన్ఫరెన్సుకు రావలసినదని ఆహ్వానమువచ్చింది. కాని గాంధీమహాత్ముడు, కొందరు ప్రభుత్వసభ్యులు గాంధీఇర్విను ఒడంబడికకు భంగముకల్గించేనారనే కారణంచేత రెండవరౌండుటేబిలు కాన్ఫరెన్సుకు వెళ్ళనిరాకరించెను. తుదకు బార్డోలీ పన్నుల విషయమై ఒకకోర్టును పెట్టి విచారించుతామనే వాగ్దానంతో గాంధీగారు లండను వెళ్ళుటకు ఒప్పుకున్నారు. అదే 1931 లో ఏర్పాటైన బార్డోలీ విచారణసంఘం.

భూలాభాయిదేశాయి 1928 లో బార్డోలీ సత్యాగ్రహమప్పుడు గవర్నమెంటు వారేర్పాటుచేసిన బ్రూంఫీల్డుకమిటీ

ఎదుట వైతుల పక్షమునహాజరై వాదించెను. తర్వాత మరల 1931 లో బార్డోలీ విచారణసంఘంలో కూడా హాజరయ్యెను.

శాసనోల్లంఘనోద్యమం

1932 లో గాంధీమహాత్ముని నాయకత్వమున జరిగిన సత్యాగ్రహోద్యమములో బూలాభాయిదేశాయికూడా పాల్గొనెను. 1932 సం॥ లో జరిగిన ఈ సత్యాగ్రహోద్యమానికి ముఖ్యకారకులు అప్పటిలోవైస్రాయిగా నుంటున్న లార్డు విల్లింగ్డన్ యేఅనిచెప్పాలి.

గాంధీమహాత్ముడు లండనునుండి తిరిగిరాగానే దేశంలో చాలమంది నాయకులను ప్రభుత్వము అరెస్టు చేయసాగింది. జవహర్లాలుగారిని అలహాబాదులో అరెస్టుచేశారు. గఫూర్ఖాన్ గాంధీగారిని పిషావరులో అరెస్టుచేశారు. కలకత్తాలో ప్రత్యేక ఆర్డినెన్సు ప్రవేశపెట్టారు. దేశమంతా నానాభీభత్సంగానుయుంది. ఇంతలో గాంధీమహాత్ముడు విల్లింగడన్గారికి తంతిద్వారా "మీతోమాట్లాడుటకు రావలెననియున్నది. ఏమంటారు" అని తంతినిచ్చారు. అంతట వైస్రాయి వెల్లింగడన్గారు, రౌండు టేబిలు సభావిషయాలుతప్ప, మిగతావిషయాలు మాట్లాడుటకు వీలులేదని" జవాబుపంపారు. ఇకకాంగ్రెసుకు వేరే గత్యంతరంలేక స్వాతంత్ర్యపోరాటమునకు దిగవలసివచ్చింది.

ఈఉద్యమంకూడా జయప్రదంగానే కొనసాగిందని చెప్పవచ్చు. ఉద్యమం ప్రారంభంకాగానే, వైస్రాయి ఈఉద్యమాన్ని

ఆరువారాలలో అణగద్రొక్కివేస్తానని ప్రగల్భాలుకొట్టారు. కాని సుమారు రెండుసంవత్సరములు పోరాటం అమోఘంగా జరిగింది. 1921 ఉద్యమంలో 30 వేలమంది జైళ్ళకువెళ్ళారు. 1930 సం॥ లో 60 వేలమంది జైళ్ళకువెళ్ళారు, 1932 ఉద్యమంలో ఒకలక్షయిరువదివేలమంది జైళ్ళకు వెళ్ళారు.

ఈ 1932 సత్యాగ్రహోద్యమంలో భూలాభాయిదేశాయి పాల్గొని ఒకసంవత్సరం శిక్షననుభవించుటయేగాక, పదివేల రూపాయల జరిమానానుకూడా చెల్లించారు, జైలునుండి విడుదలై వచ్చినపిమ్మట 1933 లో జినీవాయందు జరిగిన అంతర్జాతీయ మహాసభలో కాంగ్రెసు ప్రతినిధిగా పాల్గొన్నాడు.

శాసనసభా ప్రవేశం.

తర్వాత కాంగ్రెసు శాసనసభాక్రమణకు పూనుకొంది. అంతవరకు కాంగ్రెసు శాసనసభా బహిష్కరణమును గావిస్తూ, యిప్పుడు కాంగ్రెసు, శాసనసభా ప్రవేశమునకు అంగీకరించుటకు కారణము భూలాభాయిక్రమమే. కాంగ్రెసు శాసనసభలలో యుంటూ, అవసరము వచ్చినప్పుడు వాటిని బహిష్కరించవచ్చునని వాదించి కాంగ్రెసును ఒప్పించినవారిలో భూలాభాయి కూడాఒకడు.

భూలాభాయిదేశాయి ప్రథమంగా కేంద్రశాసనసభా సభ్యుడుగా గుజరాతు నియోజకవర్గంనుంచి ఎన్నుకోబడెను. ఆయనను కేంద్రశాసనసభ్యులు కాంగ్రెసుపక్ష నాయకుడుగా ఎ

న్నుకొన్నారు. శ్రీ ఎస్. సత్యమూర్తిగారు భూలాబాయి క్రింద నే ఉపనాయకుడుగా నుండెడివారు.

పండిత మోతీలాల్ నెహ్రూ చనిపోయిన తర్వాత ఆయనవంటి ఎ్రితిభాశాలి శాసనసభలలో కొరవయ్యెను. ఆయనవంటి పార్లమెంటేరియన్, శాసనసభా సాంప్రదాయములను కాపాడు దిట్ట, వాక్చాతుర్యము, వాగ్ధాటి గలవ్యక్తి శాసనసభలో ఎవరుండగలరాయని కాంగ్రెసువారు ఆలోచించుచుండిరి. నిజంగా భూలాబాయిదేశాయి కేంద్రశాసన సభా నాయకత్వము వహించి ఆకొరత తీర్చగల్గెను.

భూలాబాయి కేంద్ర శాసనసభాసభ్యుడుగా ఎన్నుకోబడినంతవరకు, ఈయనకు శాసనసభా వాతావరణము సరిగా తెలియదు. ఆయన అడ్వకేడు జనరలుగా వున్నప్పుడు మాత్రం బొంబాయిలెజిస్లేటివు కౌన్సిలులో ఎక్సు—అఫిషియో సభ్యుడుగా నుండేవారు. అయినను, స్వయంకృషిమూలంగానే గొప్ప అనుభవమునుగడించి ప్రజామన్ననలను పొందగల్గెను. 1936 సంవత్సరములో ప్రభుత్వ విధానమునకు అసమ్మతి దెల్పుచూ, తన పార్టీసభ్యులతో అసెంబ్లీభవనమునుండి లేచివెళ్ళిపోయి ప్రజల మన్ననలను బడయగల్గెను.

అసెంబ్లీలో ఆయనచేసిన ఉపన్యాసములు ఒకతీవ్రవాది మాట్లాడేటంత ఘాటుగాయుంటూయుండేవి. ఇండో్బ్రిటిషు వ్యాపారపుఒడంబడిక, జాయింటు పార్లమెంటరీ కమిటీనివేదిక, క్రిమినల్ లాసవరణబిల్లు, ఆర్మ్స్ రిస్ట్రాంట్ మెంటుబిల్లు, సైనా

న్సుబిల్లు మొదలగు సందర్భములలో భూలాభాయిగారు చేసిన ఉపన్యాసాలు చాలాఅమోఘమైనవి.

అన్నిటికన్న విచిత్రమైన విషయమేమంటే, బ్రిటిషుప్రభుత్వము, ఇతరదేశాలలో భారతదేశంలో ప్రజాప్రభుత్వమే నిర్వహింపబడుతున్నదని ప్రచారంచేస్తున్న యుద్ధసమయంలో, భారతదేశానికి స్వాతంత్ర్యమివ్వడానికి అక్కడ హిందూ ముస్లిం సఖ్యత ఒక్కటే లోపించిందన్న సాకుతో ప్రచారంచేస్తున్న సమయంలో, భారత శాసనసభలో భూలాభాయిదేశాయి నాయకత్వమున అసెంబ్లీ సభ్యులు కాంగ్రెసువారు ముస్లింలీగువారు కూడావకమై, ప్రభుత్వం పరివేశపెట్టిన ఫైనాన్సుబిల్లును అనేకమార్లు ఓడిరచారు. ప్రభుత్వం శాసనసభ్యుల ఐక్యతనుచూచి తెల్లబోయింది. హిందూముస్లిం సఖ్యత ఏర్పడుతుందేమోనని ఖంగారుపడింది. శాసనసభ్యులు ఫైనాన్సుబిల్లును ఓడించి, భారతదేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వంలేదని ప్రపంచానికి నిరూపించారు. హిందూ ముస్లిం సఖ్యత, కాంగ్రెసు, ముస్లింలీగుల ఐక్యతలేదనే వారికిఅదిసత్యదూరమని తెలుపగల్గారు. ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులు ఓడించిన బిల్లులను వైస్రాయి వీటోఅధికారముప్రయోగించి భారతప్రజపై రుద్దజూచే నిరంకుశ విధానాన్ని ప్రపంచానికి వెల్లడిచేశారు.

1935 నుండి 1945 వరకు ఈపదిసంవత్సరాలలో, దేశం రాజకీయ వాతావరణంతో అట్టుడికిపోతున్నకాలంలో శ్రీభూ

లాభాయిదేశాయి ఢిల్లీ సెంట్రలు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడుగాయుంటూ దేశంలో ఎంతఖ్యాతిని పొందగల్గాడు.

వ్యష్టి శాసనోల్లంఘనం.

1939 సెప్టెంబరు నెలలో ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభమైంది. బ్రిటిషుప్రభుత్వము భారతీయులనుకూడా ఈ యుద్ధంలో భాగం పంచుకోవలసిందని కోరింది. భారతీయులు అందుకు తమ అసమ్మతిని దెలిపారు. 1927 నుంచి భారతదేశం బ్రిటిషువారి స్వాతియుద్ధాలలో పాల్గొనదని, కాంగ్రెసు చెబూ నేయుంది. ఈయుద్ధం ప్రారంభంకాగానే, గాంధీ, కాంగ్రెసు కూడా, బ్రిటిషుప్రభుత్వాన్ని ఈయుద్ధంయొక్క ఉద్దేశమేమిటని అడిగారు. అందుకు ప్రభుత్వంప్రజా స్వామ్యసూత్రాలను కాపాడి ఫాసిస్టు తత్వాన్ని రూపుమాపడమే ఈ యుద్ధతత్వమన్నారు. అయితే మీతోకలసి సమానంగా యుద్ధంచేసి శత్రువును హతమార్చడానికి, మాకుకూడా మీతోసమానమైన ప్రతిపత్తి నివ్వవలసిందని కాంగ్రెసు, ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం ఏమీ మాట్లాడకుండా, ప్రజలకు తెలుపకుండా, వారిసమ్మతి తీసుకోకుండా భారతదేశాన్ని తమస్వంత లాభంకొరకు యుద్ధం లోనికి లాగింది. పైగా ప్రభుత్వం ఇతరదేశాలలో భారతదేశం అంగీకరించే యుద్ధానికి సహాయంచేస్తోందని వాదించి, ప్రచారం చేయడం మొదలుపెట్టింది.

ఈ అసత్య ప్రచారాన్ని ఎదుర్కొనడానికి, భారతదేశం ప్రస్తుత. సామ్రాజ్యవాదుల మధ్యజరిగే యుద్ధానికి వ్యతిరేక మని ప్రపంచానికి తెల్పుటకుగాను యుద్ధవ్యతిరేక నినాదాల ద్వారా కాంగ్రెసు వ్యష్టిశాసనోల్లంఘ నోధ్యమమును ప్రారం భించింది.

ఆరు రాష్ట్రాలలోని కాంగ్రెసు మంత్రివర్గాలు, భారత దేశం యుద్ధంలో పాల్గొనడానికి అసమ్మతి సూచకంగా తమ మంత్రిపదవులకు రాజీనామాలనిచ్చి, ఈవ్యష్టిసత్యాగ్రహంలో పాల్గొనెను. 1940 డిసెంబరు 1 వ తేదీని ప్రభుత్వము భూలాభా యిని అరెస్టుచేసి, ఎరవాడ సెంట్రలుజైలుకు డిటెన్యూగా తీసు కొనివెళ్ళింది. భూలాభాయి జైలులో జబ్బుపడెను, ప్రభుత్వం భూలాభాయిని 1941 సెప్టెంబరు 17 వ తేదీని విడుదలజేసింది.

శ్రీ భూలాభాయిదేశాయి యిదివరలో కాంగ్రెసు కార్యవర్గసభ్యుడుగాను, బొంబాయి రాష్ట్రకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగాను యుండెడివాడు. 1942 లో దేశాయి కాంగ్రెసు కార్యవర్గసభ్యత్వానికి రాజీనామానిచ్చాడు.

ఆగస్టు విప్లవం.

1942 ఏప్రిలులో క్రిప్సురాయబారాలు విఫలమైనత ర్వాత, "బ్రిటిషు ప్రభుత్వమును భారతదేశమునుండి వై దొలగ వలసినదని" కోరుటకు 1942 అగస్టు 7 వ తేదీని అఖిలభారత కాంగ్రెసు బొంబాయిలో సమావేశమయ్యింది. అగస్టు 8 వ తేదీని

ప్రభుత్వం, భారత జాతీయ నాయకులను అరెస్టుచేసి అహమ్మదునగరు కోటలో బంధించింది. గాంధీమహాత్ముడిని పూనాలోని ఆగాఖాను భవనంలో బంధించింది. దేశంలో విప్లవం చెలరేగింది. ప్రభుత్వం విప్లవాన్ని అణచుటకు అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు మారణయంత్రాలనుకూడా ఉపయోగించవలసివచ్చెను. గాంధీమహాత్ముడు జైలులోనున్నప్పుడు ఆయన సతీమణి కస్తూరీబా, ఆయనకుడిభుజమువైన మహాదేవ దేశాయి గార్లు పరలోకగతులైరి. ఈ నాయకులిరువురి మరణాలు ప్రజలను మరింతరెచ్చగొట్టినవి. తర్వాత గాంధీజీ ఆగాఖానుభవనంలో ఉపవాసంచేసి, ఆగస్టు ఉద్యమానికి కాంగ్రెసు బాధ్యత కాదనీ, ప్రభుత్వమే కారణమనీ నిరూపించెను. తర్వాత కొంతకాలమునకు గాంధీజీని అనారోగ్యకారణంచేత ప్రభుత్వంవిడిచిపెట్టింది.

దేశాయి—లియాకత్ ఆలీఖాన్ ఒడంబడిక

భూలాభాయి యివిఅన్నీ పరిశీలిస్తూనే యుండెను. లోలోపల ఎంతో బాధపడుచుండెను. నెహ్రూ, అజాద్, గాంధీ లాంటి మహానాయకులు బందిఖానాలలో యుండడం దేశాయికి చాల బాధాకరంగాయుంది. వారివిడుదలకు, భారతదేశ ప్రతిష్టంభన పోవుటకు మార్గాలుఆలోచించడం మొదలుపెట్టెను. ఆతనికి ఒక్కటే ఆలోచనతట్టింది. శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకుడుగా తాను. ముసింపక్ష ఉపనాయకుడు నవాబ్‌దా

లియాఖత్ ఆలీఖానుతో సంప్రదించి, అన్యోన్య మైత్రితో కేంద్రంలో జాతీయప్రభుత్వమును తాత్కాలికముగానైనా స్థాపించినట్లయితే దేశంలో కొంతసంక్షోభము తగ్గగలదని ఆలోచించెను. వెంటనే దేశాయి, లియాఖత్ ఆలీఖానుతో సంప్రదించి ఒకప్రణాళికను తయారుజేసెను.

అప్పటికి పూర్వమే యించుమించు ద్వితీయ ప్రపంచ యుద్ధము ప్రారంభమైనప్పటినుండియు, ముస్లింలీగు జనాబ్ జిన్నానాయకత్వమున, భారతదేశముయొక్క ఈశాన్య వాయువ్య భాగాలలో ముస్లిం మెజారిటీ రాష్ట్రములను పాకిస్థాన్ అనే పేరుతో నిర్మించవలెనని కోరింది.

ఈ ముస్లింలీగు నాయకుని కోరికకు వ్యతిరేకంగా జాతీయముస్లిములు, ఈశాన్య వాయువ్య భాగాలలోని ముస్లిములు సురక్షితంగా యుంటే, దేశమంతా ఆవరించుకొనియున్న మిగిలిన ముస్లిములమాట ఏమిటన్నారు. జిన్నాగారి పాకిస్థాన్ వాదం దేశానికి ఘోర ప్రమాదమని జాతీయముస్లిములంతా వాదించారు భారతదేశాన్ని రెండుగావిభజించమన్నాడు జిన్నా. భారతదేశం అవిభాజ్యమన్నారు కాంగ్రెసువారు. జాతీయ ముస్లిములు జిన్నాగారి పాకీస్థాన్ వాదాన్ని పూర్తిగాఖండిస్తూ దేశంలో యిలాప్రచారంచేయడం మొదలుపెట్టారు.

భావిభారతప్రజలందరు సౌఖ్యప్రదంగా సంపూర్ణ స్వాతంత్ర్యముతో తులతూగవలెనని జాతీయముస్లింలందరు ఆశిస్తున్నా

రు. అందుకునర్వవిధముల పాటుపడవలెనని సంకల్పించుకున్నారు. ఇందుకుగాను వారు అవలంభించదలచిన రాజ్యపద్ధతి ముఖ్యంగా మూడుహాంశములపై ఆధారపడి వున్నది.

ఒకటి : హిందూదేశము ఆంతరంగికవ్యవహారములన్నిటి లో సంపూర్ణరాజ్యాధికారమును ననుభవించు స్వతంత్రరాష్ట్ర ముల కలయికగల ఏర్పడిన ఆవిభాజ్యమైన ఒకేఒక దేశముగ వుం డాలి.

రెండు : ఈ స్వతంత్ర రాష్ట్రములన్నియు కలిసి యావ త్తుహిందూదేశమునకు తప్పనిసరిగా సంబంధించిన దేశరక్షణ, విదేశవ్యవహారములు ఎగుమతి దిగుమతి సుంకములు, నాణెము లు; రాకపోకల ప్రధాన సాధనములు మొదలైన రాజ్యాంగశా ఖలను పరిపాలించుటకుగాను, ఏఒక్కరాష్ట్రముగాని, రాష్ట్రముల గుంపుగాని తక్కిన రాష్ట్రములమీద శాశ్వతముగ పెత్తనము వహించుటకు అవకాశము లేనివిధమున, ఒక సమిష్టికేంద్రప్ర భుత్వమును ఏర్పరచి నడుపవలెను.

మూడు: హిందువులు అధిక సంఖ్యాకులుగ నున్న రా ష్ట్రములలో స్వల్పసంఖ్యాకులగు ముస్లిములకు సంపూర్ణ మత స్వేచ్ఛ, తమ మతాచారములను, సాంప్రదాయములను నిర్వర్తిం చుకొనుటకు సంపూర్ణమగు నిరాటంక మైన స్వాతంత్ర్యము, యుద్ధానంతర ఆర్థిక, సాంఘిక పునర్నిర్మాణవిధానముల లాభ మును పొందుటకు తక్కిన జాతులతోపాటు సమానమైన అవ కాశములు, ప్రతిరాష్ట్రములో గౌరవకరమైన రాజకీయప్రతిపత్తి

ని రాజకీయస్థానమును అనుభవించుటకు అవసరమైన అన్నిరక్షణలు ఉండవలెను.

ముస్లింలీగ్‌కు ప్రజలను ఉద్రేకపర్చుటకు ఒకే నినాదము కలదు. ఇది 'పాకీస్తాన్' నినాదము. హిందూదేశమున వాయువ్యమున యొక స్వతంత్రప్రభుత్వ మేర్పడుటయు, ఈశాన్యమున మరియొక స్వతంత్రప్రభుత్వ మేర్పడుటయు అచటిముస్లిములకు సంపూర్ణ రాజ్యాధికారము లుండుటయు జాతీయ ముస్లిములకుకూడ అంగీకరమే. కాని ఆ స్వతంత్ర ప్రభుత్వములు రెండు మిగిలినహిందూదేశమునుండి విడిపోవుటయు, మిగిలిన హిందూదేశముతో నెట్టినంబంధము లేకుండుట్టయు మాత్రంగీకారముకాదు. అట్లు అవి హిందూదేశముతో సంబంధము తెంచుకొనిపోవుటవలన హిందూదేశములోనున్న పదికోట్లముస్లిం సోదరులు ఒకరితో నొకరికి రాజకీయముగాను, సాంఘికముగాను ఎట్టినంబంధము లేని రెండు వేర్వేరుస్వతంత్రసంపులుగా విభజింపబడుదురు.

అటులగాక ఆ రెండు స్వతంత్రప్రభుత్వములును, రాజకీయముగా మిగిలిన హిందూదేశమునకు కలిగే విశాలమైన జాతీయ అంతర్జాతీయ లాభములలో భాగస్వాములుగ నుండవలెనని ఇతర ప్రాంతములలో స్వల్ప సంఖ్యాకులుగ నున్నముస్లిముల గౌరవ ప్రతిపత్తికి భారత కేంద్రప్రభుత్వములో నుండే ఆ రెండుప్రభుత్వములు ప్రతినిధులు తగిన రక్షణగాను అండగాను [illegible]

తక్కిన సహిందూదేశముతో నెట్టిసంబంధము లేని పాకీస్తానము ఆర్థికముగా చూచినా దేశరక్షణవ్యవస్థాపనచూచినా కేవలము అసంభవము. విగిలో హిందూదేశము పాకీస్తానమును తనసామ్రాజ్యములోకి బలాత్కారముగా ప్రవేశపెట్టుటకు ఏ ప్రయత్నమును చేయదలచుకొనలేదు. ఇందువలన మహాత్మాగాంధిజీకూడ ఈ విషయమును అంగీకరించి వున్నారు.

ఈ రోజులలో చిన్న దేశములకు కాలము లేదని మొన్న ముగిసిన ప్రపంచయుద్ధమునందు స్పష్టపడినది. ఇంగ్లాండునకు దక్షిణదేశముకూడ ఒంటరిగా నిలుచుటలేకపోయినది. అట్లే ఆసియాఖండములలో మిత్రదేశములలో చేరిన దేశములపై ఆధారపడవలసి వచ్చినది.

హిందూదేశములో నిండు స్వతంత్ర రాష్ట్రములు కలయికయే ప్రతిరాష్ట్రమునకు దేశమునకును సురక్షితమును సమకూర్చగలదు.

ఐకమత్యమేబలము వ్యక్తిపోరాటముకాదు మనకుకావలసినది; వ్యక్తిలవభిద్ధి. సంఘ వర్గకలహాములుగాదు మనము ఆశించవలసినది—సంఘ వర్గచైతన్యములు.

భారతదేశము ఇప్పటికి, ఎప్పటికి అనిభాజ్యమైనదే. దానిలో ఎన్ని స్వతంత్రప్రభుత్వము లైన ఉండవచ్చును. గాని ఆర్థిక, వై దేశికాంగ, రక్షణ సమస్యలలో మాత్రము సంపూర్ణ ఐకమత్యము లేనియెడల భారతదేశముకూడ మరియొక "బాల్కనురాజ్య కూటమి" కాగలదు.

ముస్లింలీగ్ చేసే వాకీస్తాన్ ఆందోళన ముస్లిం ప్రజల, దేశ ప్రగోభివృద్ధికి దోహదము నీయలేదు.

ఇటువంటి పరిస్థితులలో అందరిని సంతృప్తిపరచగలదనే అభిప్రాయంతో దేశాయి, లియాఖత్ ఆలీఖాన్‌గార్లు ఒకనిర్ణయానికివచ్చి తమ ప్రణాళికను వైస్రాయి కందజేశారు.

వారిపుపరి ఒడంబడికలోని ముఖ్యసూత్రాలియివి.

"భారతదేశరాజ్యాంగ భవిష్యత్తుకు ఏనిధమైన భంగము వాటిల్లకుండా కేంద్రప్రభుత్వాన్ని తాత్కాలికపద్ధతిపై పున్నిర్మించడము కేంద్రతాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెసు, ముస్లింలీగులకు సమాన ప్రాతినిధ్యముంటూ మిగిలిన అల్పసంఖ్యాక వర్గములకుకూడా న్యాయమైన ప్రాతినిధ్యమిచ్చుట.

ఈవిధంగా ఏర్పడే కొత్త ప్రభుత్వం ఇండియా చట్టానికి లోబడి పనిచేయుట. ఈప్రభుత్వం చేయు మొదటిపని కాంగ్రెసు సువర్కింగుకమిటీ సభ్యులను విడుదలచేయుట. వీటిలో అధికారం యథాప్రకారమున్నప్పటికీ, వైస్రాయి కార్యవర్గంలో ఎక్కువ మంది సభ్యుల నిర్ణయాన్ని బట్టి నడచుకొనుట. ఇంకా ఇండియా సర్వసేనాని అధికారములను గురించి కూడా యిందులోగలవు.

ఈసూత్రాలను తీసుకొని భూలాభాయిదేశాయి, గాంధీ మహాత్ముని ఆమోదముపొందుటకు పంచగనిలో విశ్రాంతితీసు కొంటున్న గాంధీవద్ద 1945 జూన్ 10 వ తేదీనివెళ్ళి, ఆయన ఆశీస్సులుపొందెను.

సిమ్లా సభ.

భూలాభాయిదేశాయి, లియాకత్ ఆలీఖాన్‌గార్ల ఒడం బడికి ఫలితంగా వైస్రాయి వేవెలు, లండను వెళ్ళి అక్కడబ్రిటి షుమంత్రులతోసంప్రదించెను. వైస్రాయిలండనునుంచి తిరిగి వచ్చి 1945 జూన్ 15వ తేదీని వర్కింగుకమిటీ సభ్యులను విడుదలచేయించాడు.

బూలాభాయి, లియాకత్‌గార్ల సూత్రాలును పాకిస్థ దికగాతీసుకొని, బ్రిటిషు మంత్రులతోచర్చించి, వారి ఆమోద మునుపొందబడిన వేవెలు ప్రతిపాదనలను చర్చించుటకు సిమ్లా లో కాంగ్రెసు, ముస్లింలీగు మొదలగు వివిధ పార్టీల మహాసభ జరిగింది. ఆసభకు వేవెలునే అన్నిపార్టీలవారు నాయకుడుగా అంగీకరించారు. వేవెలుప్రభువు 1945 జూన్ 29 నుండి జూలై 14 వరకు సమావేశం సాగించి సాగించి, సిమ్లావైపు ఆశలు పెట్టుకొని చూస్తున్న భారతజాతికి, సంప్రదింపులు భగ్నమైనవనే ఆశ్చర్యవార్తను చివరకు అందిచ్చాడు. వేవెలుప్రభువును భూలాభాయి ప్రతిపాదనలను ఆధారంగా తీసుకొని, సిమ్లాసమా వేశం జరిపెనుగాని, దేశాయి తలపెట్టిన తాత్కాలిక ప్రభుత్వా న్ని వేవెలు ఏర్పరచలేకపోయాడు. సిమ్లా సభానంతరము, జూ లై 14వ తేదీని వైస్రాయి వేవెలు ఒకప్రకటన గావిస్తూ "ఈ సభావైఫల్యమునకు బాధ్యుడనునేనే" అనిఅన్నాడు.

సిమ్లాసభ విఫలమైనతర్వాత దేశములోని కొందరు జాతీ యవాదులు భూలాభాయిని నిందించసాగారు. కాంగ్రెసు వ

ర్కింగు కమిటీ సభ్యులంతా జైళ్ళలో ఉండగా దేశాయి స్వతం
త్రించి పరిపాలకులుతో ఒడంబడిక చేసుకొనుట తప్పని అంటూ వ
చ్చారు. కాని ఈసందర్భమున భూలాభాయి చేసిన ఘనమైన సే
వల ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ, మంత్రివర్గ సహకారిత్వ
కేంద్ర అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ శంకర్ గారు
చేసిన ప్రకటన గమనించదగ్గది.

"భూలాభాయి దేశాయిగారు గావించిన త్యాగభారము
లలో ఆయన కాంగ్రెసును తోసిరాజు చేసిరని కొందరు మి
త్రులలో అనుమానము కల్గిన పత్రికలలో ప్రచురింపబడిన మా
టలు వినుటవల్ల తెలుసుకొనుట నాకెంతయో కష్టము కలుగజేసినది.
నవాబ్జాదా, తానుకలసి నూతన ప్రభుత్వ మేర్పరచువరకు వ
ర్కింగుకమిటీ సభ్యులను విడుదలచేయరాదని ఆయనషరతు పెట్టె
నని గూడా కొందరు ఆరోపణలు గావించిరి.

గతించిన చలికాలములో స్థితిగతులు చాలా నిరుత్సా
హకరంగా నుండెననినీన్ని, వర్కింగుకమిటీని విడుదల చేయుము
రను ఆశలేశమాత్రమైనను లేకుండెనని మిత్రులు మరువరాదు.
తమ నిర్బంధవిషయమై వర్కింగు కమిటీ సభ్యులు ఉదాసీన
ముగ నుండిన యుండవచ్చును. కాని వారి నిర్బంధమువల్ల దేశ
ములో నేర్పడిన దుర్భర పరిస్థితులకు వెలుపలనున్నవారు దుఃఖించి వారివిడుదలకు అనువగు పరిస్థితు లేర్పడునట్లు చేయుటలో తీవ్రముగా కృషిచేయుచుండిరి ఇందుకు తీవ్రముగా కృషి చేసినవారిలో దేశాయిగారు ఒకరు. ఇందువల్ల ఆయనచాలా

అపనింద పాలయ్యెను. కష్టములను లెక్కచేయక ఆయన నిరంతరంగా చేసిన కృషికి నేనిందుమూలమున వ్యక్తిగతంగా నాకృతజ్ఞతను వెలిబుచ్చుచున్నాను.

కేంద్రీయ ప్రజాప్రతినిధి ప్రభుత్వముగా నెంచబడు ప్రభుత్వముండుటకనూ, సరిహద్దుసంరక్షణలో రాజకీయ ఖైదీలవిడుదల సదరు ప్రభుత్వము బాధ్యతవహించుటకనూ, బ్రిటిషు ప్రభుత్వమువారు అనుకూలముగా నున్నట్లు పరిహాస్యాస్పద దృష్టాంతరమువల్ల స్పష్టమగుచున్నది. కాబోవు స్వాతంత్ర్యముగా రాజకీయఖైదీలను విడుదలచేయుటకు ప్రభుత్వము వారా సమయమున యిష్టముగా లేకుండిరని స్పష్టమగుచున్నది.

మూతగ ప్రభుత్వముచేయు ముందటిని నిర్బంధకమిటీ సభ్యులవిడుదల యెయుండుని దేశాయిగారు సవాబ్జాదా లియాఖత్ అలీఖాన్‌తో చేసుకొన్న ఒడంబడిక, కాంగ్రెసును త్రోసిరాజు చేయుటని ఎట్లు చెప్పవీలగునో దురూహ్యముగాను న్నది. కాంగ్రెసు వాదులందరు కాంగ్రెసు శిక్షణమునకు లోబడియున్నారు. విడుదలయైనమీదట నిర్బంధకమిటీవారు దేశాయిగారి అభిప్రాయములకు అనుగుణముగాని నిర్ణయమునకు వచ్చినపడల యితర కాంగ్రెసువాదులపై చర్యగైకొన్నట్లే, దేశాయిగారిపై చర్యగైకొనవచ్చునని తలచుటసబబు. ఏదో విధంగా కాంగ్రెసువర్కింగుకమిటీ సభ్యులను బయటకు వచ్చునట్లుచేసి, దేశంలో సాధారణ రాజకీయ పరిస్థితి లేర్పడునట్లు

న్నా, క్లిష్టసితులు తొలగునట్లు చూచుట దేశాయిగారియొక్క-యు, తక్కిన అందరియొక్కయు యుద్దేశమెయుండెను.

భూలాభాయి, లియాకతాలీ ప్రభుత్వము చేయుమొదటి పని (అదివేర్పడినఎడల) వర్కింగుకమిటీ సభ్యుల విడుదలయై యుండునను మతుకు, తన ప్రభుత్వమేర్పడువరకు వారిని విడుదలచేయుట కేవలము అన్యాయము. ప్రమాదముతో కూడిన దగుటచే వారిని విడుదలచేయుబాధ్యతను తాము నెత్తిపై వేసి కొనజాలరని ప్రభుత్వము వారన్నప్పుడు ప్రతిష్టంభనమును తొలగించుటకు దేశాయిగారు గావించిన సూచనకంటెవేరుమార్గము లేక పోయెను దేశాయిగారు చేసిన కృషికి మనము అయనకు అత్యంత కృతజ్ఞులమై యుండదగుదుము. ఎందువల్లనగా, వర్కింగుకమిటీ సభ్యుల విడుదల, తరువాతజరిగిననాయకుల సభ దేశాయిగారి కృషిఫలితమే, యని నామటుకు నేను తలచుచున్నాను. దేశాయిగారు చేసిన ప్రశస్తమైన సేవ తగువిధముగా గ్రహింపబడకపోవుట శోచనీయము. అయన సదుద్దేశములను శంకించుటియు, అయనపై ఆరోపణలుచేయుటయు కేవలము అవమానకరమని నాబుద్ధికి తోచుచున్నది. తాము చెరసాలలో నున్ననమయమున ఈమూడు సంవత్సరములనుండి దేశప్రజలు ఎట్టిదుర్భర దురవస్థలపాలయ్యారో యిప్పుడు చెరసాలనుండి బయటకువచ్చిన కాంగ్రెసుమహానాయకులకు తెలియజాలదు ఇప్పుడువారికొసంబడుచున్నహృన్మైనస్వాగతములు, యిప్పుడున్న

నాక్స్వాతంత్రము, పత్రికలలో న్యాయస్వాతంత్ర్యము, మారిన వాతావరణ ఫలితమెయున్నది. దీనినిబట్టి వారు మోసపోరాదు.

ఈ సిమ్లా సభ విఫలానికి కారణం వైస్రాయి తంత్రాంగం. అట్లుండగా, జిన్నా అవలంబిచిన విపరీత వైఖరి, ఆతని మంకుతనమే కారణమని కూడా చాలమంది రాజకీయవేత్తల అభిప్రాయం.

ఈసందర్భంలో డాక్టరు నవాబ్ సయ్యద్ యార్ జంగ్ బహాద్దరు ఒకప్రకటన చేస్తూ జిన్నాను గురించి యిలాఅన్నాడు.

"జనాబ్ జిన్నా ముసల్మాన్లకు రెండు తరాలవరకూ తీరని మహోపకారం చేశాడు, ముసల్మానులలో భయం, తక్కువతనం ఏర్పడేటట్లు చేశాడు. ముసల్మానులంటే ప్రేమకంటే, హిందువులలో కొందరంటే తనకున్న ద్వేషమే, ఆయన ఈవిధంగా ప్రవర్తిస్తూండడానికి హేతువులా కనిపిస్తుంది.....
.....జనాబ్ జిన్నాలో దైహికంగా గాని, మానసికంగా గాని ముస్లిం అంశ, సంస్కృతి ఎక్కడా కనిపించవనీ మాలానా మహమ్మదాలీ అన్నట్లు జనాబ్ జిన్నా తనదేశం కొరకు లాగుమడతైనా చెడవనికి ఒప్పుకోడనీ, రాజకీయ జీవితంలో ప్రవేసించిన దాది అతడు చేసిన త్యాగం ఏమీలేదనీ యార్జంగు బహాద్దరు అంటూ యింకా యిలాఅన్నాడు.

జిన్నా యిన్నాళ్లు బూకరించుకొంటూ వస్తున్నాడు. గాని వేవెలు నొక్కవలసినచోట నొక్కాడనీ, భారతరాజకీయాలనుం

చి లీగు అదృశ్యం కావడం యింకెంతో కాలంపట్టదనీ కూడా డాక్టరు యార్జంగ్ బహద్దర్ అన్నాడు.

కాబట్టి సిమ్లాసభావైఫల్యానికి భూలాభాయి ప్రతిపాదనలు ఏమికారణం కావనీ, మీరు మీకిష్టం అతడు చాలప్రశంసనీయుడనీ కూడా మనకు పైప్రకటనవల్ల తెలియుచున్నది.

మధ్యవర్తిత్వం

భూలాభాయిదేశాయికి దేశస్వాతంత్ర్యం కొరకు పోరాడే యువకులను చూస్తే ఎంతోసరదా.

1942 సంవత్సరంలో కాంగ్రెసు నాయకులను ప్రభుత్వం అరెస్టుచేసి ప్రజలమధ్యకువెళ్లి ప్రచారంచేయగలిగిన పార్టీ ఒక్కకమ్యూనిస్టుపార్టీయే. కమ్యూనిస్టుపార్టీయొక్క సిద్ధాంతాలు కొన్నిటితో చాలామంది ఏకీభవించకపోయినా ఆపార్టీలోని సభ్యులు చేయుచున్న కార్యక్రమాన్ని చూచి చాలామంది సంతోషించేవారు. అట్టులావిధంగా ఈకమ్యూనిస్టుపార్టీ శ్రీ భూలాభాయిదేశాయియొక్క సానుభూతిని కూడా పొందగల్గింది.

కమ్యూనిస్టులు సామ్రాజ్యవాదుల మధ్యజరిగిన యుద్ధాన్ని ప్రజాయుద్ధమన్నారనీ, ఆగస్టు విప్లవాన్ని కెన్నుపోటుతో పొడిచారనీ. కమ్యూనిస్టులపై చాలామంది ప్రజలకు కోపం.

గాంధీగారు కారాగారంనుండి విడుదలకైనపిమ్మట, తమ కార్యక్రమాన్నిగురించి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి. సి.

జోషీగారు మహాత్మ గాంధీగారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపారు. ఈఉత్తరప్రత్యుత్తరాలను గురించి దేశంలో అనేకరకాలుగా వింతవింతవార్తలు ప్రచారం కాదొడగినవి.

గాంధీజీ తనసందేహాలను తెల్పుతూ, కమ్యూనిస్టుపార్టీని అయిదు ప్రశ్నలువేశాడు. అవి యివి.

(1) మీరు ప్రజాయుద్ధమని అంటున్నారు. దీనిలో "ప్రజ" అన్నమాటకు మీనిర్వచనం ఏమిటి? కోటానుకోట్ల భారతీయుల క్షేమంకోసం, లేక ఆఫ్రికా అమెరికాల్లోని నీగ్రోల క్షేమంకోసం లేక వీరందరి కళ్యాణంకోసం జరుగుతున్న యుద్ధమనిభావమా; మిత్రమండలి ఇలాంటియుద్ధమేనా సాగిస్తూన్నారు.?

(2) మీరు పార్టీనిధ్యం వహిస్తున్న కమ్యూనిస్టుపార్టీ ఆదాయవ్యయాలను తనిఖీచేసే అవకాశం ప్రజలలో ఎవరికయినా ఇస్తారా? అలాంటి అవకాశం ఉంటే నేను వాటిని చూడవచ్చునా?.

(3) గతరెండు సంవత్సరాలలోను కార్మికులచేత సమ్మెలు చేయించిన నాయకులను అరెస్టుచేయడంలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వానికి చాలతోడ్పడిందని అంటున్నారు—దీనివిషయం ఏమిటి?

(4) కాంగ్రెసు సంస్థలో జొరబడాలనే విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ ఒకదురుద్దేశంతోనే అనుసరిస్తున్నదని అనుకుంటున్నారు!

(5) కమ్యూనిస్టుపార్టీ విదేశీయులు చెప్పుచేతులలో ఉండటం లేదా?

ఈప్రశ్నలకు జవాబులు వ్రాసి పి. సి. జోషీగారు, గాంధీగారిని ఒప్పించ లేక పోయారు.

చివరకు జోషీగారు తమపై మోపబడిన నేరాలకు ప్రీ దానన్యాయస్థానంఎదుటకూడా నిలబడ్డాననన్నారు. ఈవిషయంలో బూలాభాయిదేశాయి, సరోజనీదేవి, రాజగోపాలాచారిగార్లను పెద్దలుగా ఏర్పాటుచేసి, వారి అభిప్రాయాలను తీసుకొనవలసినదని గాంధీజీని జోషీగారు కోరారు.

రాజాజీ జోషీతో తాను చెప్పదలచుకొన్నదంతా గాంధీజీతో చెప్పానని గాంధీతో, తనను పక్షపాతిగా భావిస్తున్నారనే కారణంచెప్పి ఈవిషయంలో అసలు సలహాచెప్ప నిరాకరించాడు. బూలాభాయిదేశాయిగారికి మాత్రం గాంధీజీ యిందుకు సంబంధించిన కాగితాలన్నీ యిచ్చి ఆయన అభిప్రాయాన్ని తెలుపమన్నాడు.

బూలాభాయి తన అనారోగ్యకారణంవల్ల వెంటనే కాగితాలన్నీ పరీక్షించి, తనఅభిప్రాయాన్ని తెలుపలేకపోయినా, తర్వాత తనఅభిప్రాయాన్ని గాంధీజీకి అందజేశాడు.

బూలాభాయిదేశాయివంటి ప్రముఖుని రెండు పెద్దపార్టీలమధ్య ఒకమధ్యవర్తిగా యుండమని కోరడం ఆయనను ఇరుపక్షాలవారు పార్టీపక్షపాతంలేని ప్రముఖునిగా గుర్తించడమే నన్నమాట.

అజాద్ హింద్ ఫౌజు విచారణ

బూలాభాయిదేశాయి జీవితంలో మహత్తరమైనఘట్టం అజాద్ హిందుఫౌజు విచారణ. భారతదేశమునుండి రహస్యముగా జపానువెళ్ళిన నుభాను చందర్‌బోసు నాయకత్వమున, శత్రుసహాయమునకు లొంగిపోయిన భారతప్రభుత్వసైన్యము, స్వతంత్ర జాతీయసైన్యం (అజాద్ హిందు ఫౌజు) గా ఏర్పడి భారతదేశ స్వాతంత్ర్యమునకు బ్రిటిషువారితో పోరాడ మొదలిడెను. ఈ అజాద్ హిందు ఫౌజులో జాతి, మత కులభేదములుతేక సైనికులంతా సమైక్యతతోకలసి భారతదేశమునుండి బ్రిటిషుప్రభుత్వమును వైదొలగించ ప్రయత్నించిరి. తర్వాత క్రమక్రమంగా ద్వితీయప్రపంచ సంగ్రామం సమాప్తి జెందడం, జర్మనీ, ఇటలీలు పరాజయం పొందడం, అతర్వాత జపానుకూడా మిత్రమండలికి లొంగిపోవడం జరిగాయి.

జపాను ప్రభుత్వం పరాజయ మొందగానే, అజాద్ హింద్ ఫౌజుసైన్యముకూడా శత్రువుకు లొంగవలసివచ్చెను. అజాద్ హింద్ ఫౌజు సైనికులను చాలమందిని బ్రిటిషు ప్రభుత్వము బంధించింది. అందులో కొంతమందిని ఢిల్లీలోని లాల్ ఖిల్లాలో (ఎర్ర కోటలో) బంధించి, నానాబాధలు పెట్టనాగింది.

భారత ప్రభుత్వము ఈ అజాద్ హిందు ఫౌజు సైనికులను ఏర్పాటుచేయుటకు ప్రత్యేక కోర్టు నేర్పాటుచేసెను. ఈ అజాద్ హిందుఫౌజుతెరపున ముందుగా విచారించబడిన వీరులు

ముగ్గురు. వారు కెప్టెన్ షానవాజ్. లెఫ్టినెంటు సైగాల్, లెఫ్టినెంటు ధిల్లాన్. ఈముగ్గురిని ప్రభుత్వము ఢిల్లీకోటలో విచారిస్తూండగా భారతీయులయొక్కయేగాక. ఇదేశీయులయొక్క దృష్టికూడ ఢిల్లీలోని లాల్ ఖిల్లాపై కేంద్రీకరింపబడెను.

ఈఆజాద్ హిందు ఫౌజు సైనికుల తరపున వాదించుటకు కాంగ్రెసు మహాసంస్థ బూలాభాయిదేశాయి, అసఫాలీ, పండితజవహర్లాల్ నెహ్రూ మొదలగు న్యాయవాదులను పంపిది. ఈవిచారణలో ఎక్కువ శ్రమతీసుకొని బోసువీరుల విడుదలకు కృషిచేయగల్గింది బూలాభాయి యనిచెప్పుటలో అతిశయోక్తి ఏమీలేదు.

ఇంతవరకు నేరస్థులుచేసిన నేరము తమ మాతృదేశ దాస్యవిమోచనకు బ్రిటిషుప్రభుత్వంతో యుద్ధముచేయుటయే. సుభాను చంద్రబోసు సర్వసైనాధిపత్యమున స్వతంత్ర ప్రభుత్వమునుస్థాపించి, తమమాతృదేశముకొరకు ప్రాణములర్పించినందుకు బోసుపీరులు భారతప్రభుత్వముచే రాజద్రోహులుగా పరిగణింపబడ్డారు. ఈవిచిత్ర నేరారోపణకు ప్రపంచములోని స్వతంత్ర రాజ్యాలన్నీ ముక్కుపై వేలువేసుకొనెను.

ప్రతివ్యక్తి "స్వరాజ్యము నాజన్మహక్కు" అనిఎలుగెత్తి చాటే ఈరోజులలో, దాస్యవిముక్తిని కోరి స్వాతంత్ర్యసాధనను అభిలషించి, బ్రిటనుపై యుద్ధంచేసిన ముగ్గురు ఆజాద్ హిందు ఫౌజు సైనికోద్యోగులను "రాజుపై యుద్ధప్రకటన" ఆనే నేరంక్రింద విచారిస్తూన్నందుకు సభ్యతా ప్రపంచమంతా

తలవంచుకొని, లాల్ ఖిల్లా తీర్పుకు ఎదురుచూడడం మొదలు పెట్టింది. ఆనాటి లాల్‌ఖిల్లా విచారణను భారతీయులు యావన్మంది తమవిచారణగా తలుచుకొంటూ, తీర్పుకొరకు తహతహ లాడారు.

హేమాహేమీల్లాంటి న్యాయవాదుల సమక్షంలో, ప్రభుత్వపక్షీయులైన న్యాయమూర్తుల ముఖస్థంలో, తీర్పుఅనం తరము ఏలాటి ఉరికంబాలెక్కవలసి వస్తుందో యని న్యాయ మూర్తుల తుదినిర్ణయముకొర కెదురు చూచుచున్న బోసువీ రుల సాన్నిధ్యంలో బూలాభాయిదేశాయి ముద్దాయిలు నిర్దోషు లని చెప్తూ "పరప్రభుత్వంపై యుద్ధప్రకటన ప్రతివరతంత్రజాతి జన్మహక్కు" అనిఉద్ఘాటించాడు. అంతర్జాతీయ రాజకీయ సూ త్రాలను, న్యాయశాస్త్ర సూత్రాలనుఏకరువుపెట్టాడు. భూలా భాయి తన వాదనాప్రతిభనంతా ఆనాడు ఆలాల్ ఖిల్లా విచార ణలో వాదించుటకు ధారపోసెను, ఆతనివాదన విని సంతసించ దగనివ్యక్తి, దేశాయిని ప్రశంసించనివ్యక్తి భారతదేశంలో లేడు. భారతదేశంపేరు ప్రఖ్యాతులు దేశాయివాదనవల్ల ప్రపంచంలో మరింతహెచ్చినవి.

భూలాభాయిదేశాయి ఆనాడు తాను వాదించిన వాద నను ఈదిగువ సంగ్రహముగా పొందుపరచడ మైనది.

భూలాభాయి వాదన

"అజాద్ హిందు ఫౌజు వీరుల డిఫెన్సుకై 112మంది సాక్షులచే వాఙ్మూలాలు చెప్పించదలచాడు మొదట్లో శ్రీ

భూలాభాయి దేశాయి కాని ప్రాసిసిక్యూషను తరఫున 28 సాక్షులనూ విన్న మీదట, తనపని తేలికయై నట్లుగా భావించి, 11 మంది సాక్షులతోనే సరిపుచ్చి, అజాద్ హిందు ఫౌజు వీరుల చర్యలు సమర్థిస్తూ రెండురోజులు దీర్ఘోపన్యాసాలు చేశాడు."

ఉపన్యాసాల సారంశం.

కోర్టుమార్షలులో జరిగే విచారణ సాధారణంగా వ్యక్తులుచేసిన నేరాలకు సంబంధించి మాత్రమే యుంటుంది. ఈ కేసు అలాంటిదికాదు. ముగ్గురువ్యక్తులు సార్వభౌమునిపై యుద్ధం ప్రకటించడమనే నేరాన్ని చేశారా లేదా అని కాదిక్కడ ప్రశ్న, యుద్ధం ప్రకటించినది సువ్యవస్థితమైన ఒకసైన్య; ఈముగ్గురు వ్యక్తులూ ఆసైన్యంలోని వారు మాత్రమే.

కనుక ఇప్పుడిక్కడి విచారించవలసిన విషయం, ఒకపరాధీనజాతికి తన స్వాతంత్ర్యంకోసం యుద్ధంచేసే హక్కు వున్నదా లేదా అని. ఉన్న దనడానికి అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో నుంచి అనేక ప్రమాణాలు నేను చూపింపగలను.

సువ్యవస్థితమైన తాత్కాలిక స్వతంత్రభారత ప్రభుత్వపు ఆధ్వర్యాన యుద్ధంచేసింది ఈసైన్యం. మలయాలోని 2 లక్షల 50 వేలమంది ప్రజలిష్టపూర్వకంగా భక్తిని వెల్లడించిన ప్రభుత్వమది. తూర్పు ఏషియాలోని 30 లక్షల ప్రజకూడా దానియెడ భక్తివిశ్వాసాలు ప్రకటించారనే చెప్పవలసివుంది. పైగా అక్షరాజ్యాల ఆమోదంకూడా పొందింది. ఇవన్నీ కల్పనలుకావు.

ప్రబలమైన సాక్ష్యపురస్సరంగా రుజువౌతున్న యదార్థ విషయాలు.

అజాద్ హింద్ ఫౌజు సువ్యవస్థితమైన సైన్యమనీ, దానికొక చట్టంగూడ ఏర్పడిందనీ, నేనాట్టే శ్రమపడనవసరం లేకుండానే, దస్తావేజులపై దస్తావేజులు ప్రాసిక్యూషను వారే సాక్ష్యాలుచేసి రుజువుచేసినందుకు ధన్యవాదాలు. అయితే, ఆ చట్టంలో కొరడాలతో కొట్టేనిబంధనను మాత్రం అధిక్షేపించారు అడ్వకేటు జనరలుగారు.

బహుశః, 1911 ఇండియన్ ఆర్మీచట్టంలోని 45 వ శిక్షను మీరు మరచిపోయివుండాలి. బ్రిటిషు ఇండియను లాకిందదండనార్హమైన ఏసివిలు నేరానికైనా వారంటు ఆఫీసరు హోదాకంటె తక్కువహోదాలో వున్నవారిని 30 కొరడా దెబ్బలవరకు కొట్టవచ్చునని అందులో స్పష్టంగా వుంది.

యుద్ధకాలానికి ఇది తొలగింపబడిందిమాట వాస్తవం. కాని అంతమాత్రంచేత, ఇండియన్ స్టాట్యూట్‌లలో అట్టిది లేదనడానికి వలనుపడదు. ఇప్పుడు కూడా, కొరడాలతో దెబ్బలుకొట్టడాన్ని ఆమోదిస్తున్న సందర్భాలు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సులో చాలావున్నాయి.

తాత్కాలిక భారతప్రభుత్వం యుద్ధం ప్రకటించిందంటే రెండు లక్ష్యాలతో యుద్ధం ప్రకటించింది. ఒకటి, ఇండియాకు స్వాతంత్ర్యంకోసం. రెండు, తూర్పు ఏషియాప్రజలు ధనమాన ప్రాణాలను రక్షించడం కోసం.

అదీగాక ఈనూతన ప్రభుత్వానికి జపానుప్రభుత్వం అండమాను, నికోబారు దీవులను ధారాదత్తంచేసింది. స్వంతంగా ఈప్రభుత్వం జయవాడే అనే 50 చ. మైళ్ళ విస్తీర్ణంగల భూభాగాన్ని సంపాదించింది. సుమారు 1500 చ. మైళ్ళ విస్తీర్ణంగల మణిపూరు, విష్ణుపూరు ప్రాంతాలను అయిదారు నెలలపాటు పరిపాలించింది.

అండమాను దీవులను యథావిధిగా అన్నిశాఖలలోను పరిపాలించడంజరిగిందా అనేది వేరుమాట. కర్నల్ లోకనాథం రెండుశాఖలను మాత్రమే నిర్వహించినమాట వాస్తవం. ఆ రెండు శాఖల్లో ఒకటి విద్యాశాఖ. ప్రారంభించిన్నది. ఖర్చుతక్కువ. సూక్ష్మళ్ళు ఎన్నో లేవు. అని అధిక్షేపించకతప్పదు. దామాయిపాను; 15% అక్షరాస్యులున్న మనదేశంలోకంటె చాలఎక్కువ సూక్ష్మజ్ఞులున్నాయి. ఇంతో ముఖ్యవిషయం, ఈ దీవులకు, షాహిద్, స్వరాజ్ అని నూతననామకరణం జరిగింది.

జయవాడీలో 15,000 మంది ప్రజలున్నారు. వారందరూ భారతీయులు. వీటినికూడా ఆజాద్ హింద్ ఫౌజు ప్రతిసిద్ధే పరిపాలించారు.

ఆజాద్ హింద్ ఫౌజు ఇండియా-బర్మాసరిహద్దును దాటినప్పుడు రెండుఫర్మానాలు జారీచేయబడ్డాయి. ఒకటి స్వతంత్ర భారత ప్రభుత్వాధ్యక్షునిచేత రెండవది జనరల్ కావాబే చేత జపానుసైన్యం జయించే భారతభూభాగమంతా ఆజాద్

హింద్ పౌజుకే అప్పగించబడుతుందనీ, వాడే దానిని పరిపాలిస్తాడనీ ఆఫర్మానాల సారాంశం.

"స్టాంపు కలెక్టింగు" అనే వారపత్రికలో టి. యే. బోర్హెడ్ అనే విలేఖరివ్రాశాడు—ఇంఫాలులో ఉపయోగించడానికై తయారుచేయబడిన ముక్కాణీ, అణాస్టాంపుల పూర్తి కాఫీలు తానుచూచానని, ఢిల్లీకోటబొమ్మ, "ఢిల్లీచలో" అనే నినాదం వాటిపై ముద్రించబడివుంది. "తాత్కాలిక భారత ప్రభుత్వం" అని రెండుభాషలలోకలదు. దరిమిలా, వీటిఅవ సరంలేక యీఅచ్చులు భగ్నంచేయబడి, స్టాపులు తగులపెట్ట బడ్డాయి.

ఈవిషయాలనుబట్టి ఎప్పుడైతే తాత్కాలిక భారత ప్రభుత్వంఅంటూ ఏర్పడి పనిచేయడం ప్రారంభించిందో దానికి యుద్ధం ప్రకటించేహక్కుకూడ ఉన్నదని ఒప్పుకోకతప్పదు. అట్టి యుద్ధకాలంలో జరిగేపనులు మామూలు 'లా' కిందికిరావు. యుద్ధకాలంలో ఒకజర్మను దేశీయుడు బ్రిటిషుదేశీయుల నెవరి నైనా తుపాకీపేల్చిచంపితే, దానిని హత్యాదోషంకిందశిక్షిస్తారా?

అయినా పరదాస్యంనుండి విముక్తిగాంచడానికి జరిపే యుద్ధం నేటిఅంతర్జాతీయ న్యాయశాస్త్రప్రకారం ధర్మసమ్మతమే అవుతుంది. దీనికి ఆయుద్ధంచేసే ఉభయపక్షాలూ స్వతంత్ర రాజ్యాలుగానే, ఉండనక్కరలేదు. బోయరుయుద్ధం ఏమిటి?

బ్రిటిషు చరిత్రలో ఒకటవ చార్లెస్‌ను ఉరితీయడం ఏమంటారు? రెండవ జేమ్సు ఉదంతం ఏమనాలి?

అజాద్ హింద్ ఫౌజు సైనికులు తిరుగుబాటుదార్లే కావచ్చు కాని, అమెరికన్ సభాపతి గార్నెట్ 1870 లో ఏమన్నాడు? తిరుగుబాటుదార్ల పోరాటం అంతర్జాతీయ ధర్మపరికారం యుద్ధంకిందికే వస్తుందనలేదా? దేశంలో అంతర్యుద్ధం పొనగినప్పుడు, అమలులోవున్న ప్రభుత్వాన్ని రెండవపక్షం జయింపలేక ఓడిపోయినాగూడా, ఆయుద్ధాన్ని పురస్కరించుకొని వ్యక్తులపై దోషారోపణచేయరాదని తీర్పిచ్చాడు. అమెరికా ఫెడరల్ కోర్టు ప్రధానన్యాయమూర్తి ఫుల్లరు.

వెనుక స్పానిష్ అమెరికన్ కాలనీలు స్వాతంత్ర్యంకోసం స్పెయిను ప్రభుత్వంపై తిరుగుబాటుచేసినప్పుడు, ఆకాలనీల పోరాటాన్ని సకారణయుద్ధంక్రింద పరిగణించింది బ్రిటను. పరాధీన జాతికి స్వాతంత్ర్యం సంపాదించుకొనేహక్కు ఎప్పుడూ వుండనే వుంది. ప్రభుభక్తి అనేది శాశ్వతధర్మమేకాదు. అయితే ఏపరాధీనజాతీకూడా ఎప్పటికి స్వాతంత్ర్యసిద్ధిని గాంచడమనేది వుండదు.

ప్రభుభక్తికే, దేశభక్తికే సంఘర్షణ వచ్చినప్పుడు, మానధనులైనవారు దేశభక్తినే వరించారనడానికి, 1776 లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య ప్రకటనమే ప్రబలనిదర్శనం. మొన్నటి యుద్ధంలో ప్రపంచాన్ని విలయాన్నుండి తప్పించి, ప్రపంచస భ్యతను కాపాడుటకెంతో కృషిచేయగలుగుతూన్న అమెరికా

సిదర్శనమే వసికిరాకపోతే, ప్రపంచంలో న్యాయానికి తావేలే కుండ పోయిందన్న మాట.

"లా ఆఫ్ నేషన్సు" అనే వాటిల్ మహాశయుని ప్రా మాణిక ప్రాచీనాంగ్లధర్మ శాస్త్రగ్రంథంలో స్పష్టంగా చెప్పబ డివుంది. ఒకప్రజల రాజ్యసంరక్షణ కిందవున్న ఒకమర్భల రా జ్యాన్ని ఆప్రబలరాజ్యం సంరక్షించ లేకపోయినపుడు, ఆసు ర్భలరాజ్యం వినాశంటనే తన స్వతంత్రితను తిరిగిపొందుతుందని. అజాట్ హింట్ భాజు నిర్మాణసందర్భంలో నిజంగా అట్టి పరి స్థితు లేవర్పడ్డాయి.

ఇక ముద్దాయిలు కూరకృత్యాలూ హత్యలూ జరిపా రన్నసంగతి, ప్రాసిక్యూషను సాక్షులే క్రాసుపరీక్షలో దీన్ని ఖాయపరచి చెప్పలేకపోయారు. హింసలు పెట్టారని వీరంటు న్నది నియమోల్లంఘన చేసినందుకు శిక్షావిధియేగాని మరియొ కటి గాదు.

కాగా, హత్యలు చేశారన్నది యెంతమాత్రమూ రుజు వుకాలేదు. మహమ్మదు హుస్సేనును తుపాకితో కాల్చినట్లు చెప్పుతున్న ముగ్గురిలో జాగిరిరాం అనేసిపాయి, తానది వరకె న్నడూ తుపాకీని పట్టియుండలేదన్నాడు. కాని, ముగ్గురి తుపాకి గుండ్లూ మహమ్మదు హుస్సేనుకు నరిగ్గాగుండెలో తగిలాయట. ఈకథను ఎంతవరకు నమ్మవచ్చునో న్యాయాధికారులే ఊహిం చగలరు.

భూలాభాయియొక్క ఈలాంటి డిఫెన్సువాదన ఎంతో గొప్పన్యాయవాదియై, అంతర్జాతీయ న్యాయశాస్త్రం బాగుగా తెలిసివుండి అనుభవముంటేనేగాని ఎవరూ వాదించలేరు. ఈ యవవాదనపై ముద్దాయిలను చివరకు తుదినిర్ణయంగా ఎట్టిష రతూ లేకుండా ప్రభుత్వం విడుదలచేసింది.

భూలాభాయి అభినందన

బోసువీరులు విడుదలై నారన్నవార్త ప్రజలువిసగానే, భూలాభాయి అభినందిస్తూ దేశమన్నిమూలలనుండే తంతినా ర్లు వచ్చినవి. ఈవిచారణ యనంతరము భూలాభాయి ప్రజల మన్ననలకు మరింత పాత్రుడయ్యాడు—బోసువీరులు, దేశాయి అభినందించిరి. అభినందనేగాదు—శాశ్వతంగా దేశాయికి కృత జ్ఞులై యుండిరి. ఈసందర్భంలో జాతీయనాయకులు కూడా దేశాయి అభినందిస్తూ తంతులనిచ్చిరి. ప్రజలు దేశాయిని పుష్ప మాలాంకృతులనుచేసి ఆరాధించిరి. ఈఅజాద్ హింద్ ఫౌజు విచారణ భారతదేశ చరిత్రలో ఒకచరిత్రాత్మకమైన ఘట్టం.

అజాద్ హింద్ ఫౌజు కట్టుబాట్లు

భూలాభాయిదేశాయి ఒకమారు బొంబాయిలోని ప్రో గ్రెసివు గూర్పు సభలో ఉపన్యసించుచు, విస్మయముగొల్పు అజాద్ హిందు ఫౌజు కట్టుబాట్లనుపొగుడ్తూ ఇట్లుఉపన్యసించిరి.

"కోర్టుమార్షలువారు షానవాజ్, సైగాల్, ధిల్లన్ గార్లను విచారించినప్పుడు భారత జాతీయసేనకుజెందిన 40 వేల ఆఫీసరులు, సామాన్యసైనికులు లాల్‌ఖిల్లాలో విచారింపబడు

చుండిరి. ఈవిచారణ బ్రిటిషుపరిపాలనా శృంఖలాబద్ధమైయున్న తనమాతృదేశ విమోచనకై ఒకగొప్పసేనను, స్వతంత్రప్రభుత్వమును స్థాపించిన 40 వేల ధీరులయొక్కయు, దేశభక్తులయొక్కయు విచారణయెయుండెను. ఈముగ్గురు ఆఫీసరులు కేవలము వ్యక్తులుగారు. భారత స్వాతంత్ర్యమునకై తమజీవితములను అర్పణచేసినట్టియు, స్వాతంత్ర్యసాధనకై యెట్టిత్యాగమునైనను చేయ నంసిద్ధులైనట్టి భారతయువకులు ప్రతినిధులైయున్నారు.

అజాదు హిందు ఫౌజు విచారణవల్ల ఉత్పన్నమైన పరిధాన సమస్యల విషయమై ఆలోచింపుడు. అదికేవలము భారత సేనపై తిరుగబడిన కొంతమంది ఆఫీసర్లను విచారించుటకు జరిగిన కోర్టుమార్షలని భావింపకుడు. కొలది పాశ్చాత్యరాజ్యముల వారు పాశ్చ్యఖండముపై అధికారమునెరపుటను భారతీయులు వాస్తవమైన దానినిగా అంగీకరించుచుండుట శోచనీయము. భారతసేనలోని వారంతా సంప్రదాయసిద్ధమైన రాజభక్తి కలవారను విషయము నిర్వివాదమని ప్రజలుతలచుచుండిరి. ఐనప్పటికి గతప్రపంచ సంగ్రామసమయమున నేర్పడిన విపరీత పరిస్థితులలో అజాద్ హింద్ ఫౌజు ఆవిర్భవించింది. విశ్వాసపాత్రులగు భారతసైనికులతో కూడిన ఈ అజాద్ హింద్ ఫౌజు బ్రిటను పై యుద్ధము ప్రకటించుటకూడా తటస్థించెను. ఇట్లగుటచేత, చరిత్రాత్మకమగు ఈఅజాద్ హిందు ఫౌజు విచారణవల్ల ఉత్పన్నమగుచున్న పరిధానసమస్యలు ప్రతిభారతీయుని ఆలోచనా నిమగ్నునిగా చేయ ప్రబలియున్నది. మన [illegible] స్వాతంత్ర్యమునకై

భారతసైనికులు యింత ధైర్యసాహసములతో పోరాడగలిగిన యెడల భారతీయులను దానులనుగా నుంచువారిని ప్రతిఘటించి వారు తమమాతృదేశ స్వాతంత్ర్యమునకై ఇంకాయెక్కువ ధైర్య సాహసములతో తప్పకపోరాడెదరు. దేశస్వాతంత్ర్యము తదితర సమస్యలకంటె యెక్కువ గుణపాటమును చరిత్రాత్మకమగు అజాద్ హింద్ ఫౌజు విచారణ భారతీయులకునేర్పినది" అజాద్ హిందు ఫౌజు విచారణ ముగిసినపిమ్మట భూలాభాయి రాజకీయములనుండి విరమించెను.

భూలాభాయి నిర్యాణము.

అజాద్ హిందు ఫౌజువిచారణ జరిగినప్పటినుండి భూలాభాయి శరీరంలో అస్వస్థత ప్రవేశించింది ఈవిధంగా ఆరోగ్యము చెడిపోవుటకు కారణము దేశాయి అజాద్ హింద్ ఫౌజు విచారణసమయంలో సభ్రాంతాలాలసుకూడా అందరులకుసేవ చేయుటయే కృషియేయని పెద్దలంతాజెప్పిరి. చివరకు అస్వస్థత తీవ్రమగుజబ్బుగాసాగి దింపింది. సంధించింది. దేశాయికి సహజంగాయుండే దేశాభిమానంవల్ల కాంగ్రెసును వర్కింగుకమిటీసభ్యుల సాంగత్యంవల్ల సంధిలోకూడా కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబ్దుల్‌కలాం ఆజాదుకోరకు "అజాద్, అజాద్" అనికలవరించసాగాడు. డాక్టర్లు దేశాయిపరిస్థితిచూచి పెదవివిరిచారు. 4 మాసములు అస్వస్థవల్లతీసుకొని తుదకు 1946 మే 5వతేదీ రాత్రి 1-5 నిమిషములకు బొంబాయిలోని తనస్వగృహములో నిర్యాణమునుపొందిరి.

బూలాభాయి దేశాయి చనిపోవుసరికి ఆయనకు 68 సంవత్సరములు. ఈయన చనిపోయినారన్నవార్త రేడియోలద్వారా దేశప్రజలంతా దుఃఖసాగరమున మునిగిపోయిరి.

దేశంలో ప్రముఖన్యాయవాది, రాజకీయవేత్త పోయినాడనే పరితాపం ప్రతివారిని ఆవరించింది,

ఊరేగింపు.

మరునాడుదయము పదిగంటలకు బూలాభాయిదేశాయి మృతశరీరము కాంగ్రెసు భవనమునుండి ఊరేగింపుతో శ్మశానవాటికకు తీసుకొనిపోబడెను. కాంగ్రెసు భవనంపైన త్రివర్ణపతాకం సంతాపసూచకంగా సగము క్రిందికిదింపబడెను. ముఖ్యమైన రస్తాలమీదుగా ఊరేగింపుసాగెను. కాంగ్రెసు భవనానికి ఉదయము 8 గంటలకు దేశాయిగారి శరీరముతీసుకొనిరాబడెను. పెద్దవేదికమీద పేనచాందినీకట్టి చాందినీఅంతా జాతీయపతాకములతో అలంకరించి ఆవేదికమీద దేశాయిగారి మృతశరీరముంచబడెను.

బొంబాయి ప్రధాని బి. జి. ఖేరు, బొంబాయి మేయరు మహమ్మదు భాయిరావుజీ, సర్ శాంతిదాస్ అసుగాన్, బొంబాయి న్యాయవాద ప్రముఖులగు సర్ హెచ్. పి. మోడిగారు యింకా చాలామందివచ్చి తమఅంత్య నమస్కృతులొనరించి వెళ్ళిరి.

అజాద్ హింద్ ఫౌజు జోహారు.

అజాద్ హిందు ఫౌజులోనివారు చాలమంది పానవాజు గారి నాయకత్వమునకు సైనికమర్యాద లాంచనముగా, దేశాయి గారి మృతశరీరమును ఊరేగింపుకు తీసుకొనిపోవుటకు ముందుగా జోహారులు చేసిరి. ఊరేగింపు బయలుదేరి ఒకఫర్లాంగు సాగ నదో లేదో జనసమూహము అపారముగ పెరిగిపోయెను.

సంతాప సందేశములు.

భూలాభాయి దేశాయిగారు చనిపోయినారనేవార్త సిమ్లాలోనున్న గాంధీమహాత్మునికి తెలియగానే, గాంధీ దేశాయి కుమారుడు ధీరుభాయిదేశాయికి యీవిధంగా తంతినంపాడు. "ఇప్పుడుమనం విచారపడనవసరంలేదు. భూలాభాయి సమస్త గౌరవాలను సంపూర్ణంగా అనుభవించి కీర్తిశేషుడైనాడు. మృత్యుదేవత సుహృద్భావంతో ఆయనబాధలను పరిసమాప్తి చేసింది. మీరు ఉభయులు భూలాభాయిలోని ఉత్తమాదర్శాలను అనుసరించాలి"

మదార్సు పరిధాని టి. పరికాశంపంతులుగారిలాఅన్నారు.

"శ్రీభూలాభాయి దేశాయి మూలంగా దేశానికి తీరని లోటువర్పడింది. ఆయన గొప్పదేశాభిమాని, ఆయన ఎన్నోత్యాగాలు చేశారు. వాస్తవంగా ఆయన భారతదేశానికి పూర్ణస్వాతంత్ర్యం చేకూర్చడానికి సాగిసుదీర్ఘమైన [illegible]

కాగ్రెసుపరీక్ష చేయడంలో ఆయన సాటిలేని మేటిన్యాయవాది. రాజ్యాంగఅంతర్జాతీయ న్యాయశాస్త్రాలలో దిట్టఅనిపించుకొన్నాడు. ఇటీవల ఆయన బోసువీరుల విచారణలో పాల్గొన్నప్పుడే ఆయనలోనిశక్తి సామర్థ్యాలు ప్రస్ఫుటమైనవి. బోసువీరుల విచారణ ముగిసిన వెంటనే ఆయన వ్యాధిగ్రస్థుడవడం మనకు అత్యంత సంతాపకరమగుచున్నది. శ్రీదేశాయి ఎంతోఓర్పుగలవ్యక్తి ఆయననుగురించి ఎంతతీవ్ర విమర్శనలు బయలుదేరినా కలతజెందడు. సమయం వచ్చినప్పుడు ఒకక్షణమైనా ఆగకుండా వెంటనే తగినసమాధాన మివ్వగలడు. శ్రీ ధీరుభాయిదేశాయి దంపతులకు నాసానుభూతి"

మౌలానా అజాద్

"శ్రీబూలాభాయి దేశాయి అనేకరంగాలలో పేరుపొతిష్టలు సంపాదించాడు. ముఖ్యంగా ఢిల్లీఅసెంబ్లీలో కాంగ్రెసు పక్షనాయకుడుగావుండి ఆయన పరిశంసాపాత్రంగా దేశసేవ చేశాడు. బోసువీరుల విచారణ సందర్భములో శ్రీదేశాయి చేసినకృషియే ఆయనదేశసేవలో కడపటిది. ఈకేసులో ఆయన కృషిద్వారా అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో ఒకనూతనాధ్యాయం వ్రాయబడింది"

పండిట్ నెహ్రూ

" దేశస్వాతంత్ర్యంకోసం పోరాడడానికి పరతంత్రదేశాలకుగల హక్కును సమర్థిస్తూ బోసువీరులవిచారణ సందర్భంలో

భూలాభాయిచేసిన పరిసంగమే ఆయనకు చిరస్థాయియైన స్మారక చేహ్నంకాగలదు"

జి నా బ్ జి న్నా

"రాజకీయరంగంలో దేశాయి నాతో ఏకీభవించలేదు. కాని అందుమూలంగా మాస్నేహానికి భంగపాటు కలగలేదు. అయనమరణంమూలంగా న్యాయవాద వృత్తికి కలిగేలోటును తీర్చడం బహుకష్టం"

నవాబ్ జాదారియాకత్ ఆలీఖాన్

"రాజకీయాలలో శ్రీ దేశాయితో నేనువకీభవించక పోయినా, మాస్నేహంమాత్రం దృఢతరంగానేవుండేది. అసెంబ్లీలో దేశాయి పరిసంగాలు ఎంతోశ్రోతనేయంగా వుండేవి"

కెప్టెన్ షానవాజ్

"అజాద్ హింద్ ఫౌజు లోబడిపోగానే, మాభవిష్యత్తు అంధకారి బందురమూగా కనిపించింది మాదేశద్రోహులకే మాస్మృతుల్ని, "జపానువారి చేతులలో కీలుబొమ్మలు" గా చిత్రిస్తారని భీతిల్లాము. కాసేఅసమయంలో శ్రీ దేశాయిముందుకువచ్చి నేతాజీ గౌరవాన్ని, దేశగౌరవాన్ని కాపాడినాడు. శ్రీదేశాయి భారత దేశసేవకోసమేజీవించి అందులోనే ప్రాణత్యాగంచేశాడు"

శ్రీమతి సరోజినినాయుడు

"శ్రీ బూలాభాయిదేశాయి మిక్కిలి దయాపరుడు. గొప్ప ఉదారస్వభావముకలవాడు. ఆయనచేసేదానాలు ఎవ్వరికీ

హెలియసిచ్చేవాడుకాడు. భారత దేశంపట్ల భక్తివిశ్వాసాలు కలిగివుండి, దేశస్వాతంత్ర్యం నిమిత్తం అనేకత్యాగాలుచేశాడు"

కెప్టెన్ సెఘూల్

"శ్రీ దేశాయి భారతదేశ స్వాతంత్ర్యంకోసం నిర్భయంగా పోరాడినాడు. ఇలా దేశస్వాతంత్ర్యసాధనానికై తనుఎంతో పాటుపడివున్నాడు. ఆయన జీవించివుంటే స్వతంత్రభారత దేశాభివృద్ధికి ఇంతకన్న ఎక్కువగా తోడ్పడగలిగి వుండేవాడు"

శ్రీ సి. రాజగోపాలాచారిగారు

"శ్రీ దేశాయి లాంటి కుశాగ్రబుద్ధిని, చిన్నబిడ్డలకె సుకోమల హృదయంగల వ్యక్తిని ప్రపంచంలో ఎక్కడా నేను చూచివుండలేదు. ఇట్టిఅపూర్వ గుణవిశేషాలుగలవ్యక్తిని మనం ఎన్నటికీ చూడలేము"

సర్ అల్లాడి కృష్ణస్వామిఅయ్యర్

"శ్రీ దేశాయి, ఆయనలోని ఉత్తమగుణగణాల మూలంగా జాతిమత వివక్షతలేకుండా భారతప్రజలకందరికీ అభిమానపాత్రుడైనాడు. శ్రీ దేశాయి దేశస్వాతంత్ర్యంకోసం ఎంతో పరితపించాడు. అట్టిస్వాతంత్ర్యం త్వరలో లభించబోతుండగా ఆయన మృత్యువాతబడడం మిక్కిలి సంతాపకరమైనవిషయం"

కె. ఎం. మున్షీ

"న్యాయవృత్తి సందర్భంలో నేను దేశాయివద్ద ప్రప్రథమం శిష్యరికంచేశాను. తరువాత ప్రజాసేవలోమేము సహచరుల ముగాపనిచేశాము, ఈసన్నిహిత సంబంధాన్నిబట్టి, ఈసమయం

లో ఆయన మరణించినందున ఏర్పడేలోటు ఇంతలోతీరేదికాదనే అనుకుంటున్నాను"

జె. వి. మావ్‌లంకర్

"శ్రీ బూలాభాయి దేశాయి గొప్పసామర్థ్యంగల న్యాయవాది. ఆయన తన న్యాయశాస్త్రాభిజ్ఞతను భారతదేశ మోగశ్రేయోమార్గ రక్షణార్థమే ఉపయోగించాడు"

సర్దార్ పటేల్

"శ్రీ దేశాయి తనయావచ్ఛక్తిని బాల్‌కిల్లాలో బోసు వీరుల చరిత్రాత్మక విచారణ సందర్భంలో వినియోగించాడు. అందుమూలాన ఆయనకు అఖండఖ్యాతి చేకూరింది. కాని, ఆయన జీవితానికే పరిమాదం వాటిల్లినది. ఆయన వివిధరంగాలలో ఒనర్చిన సేవలకు, దేశం ఆయనకు ఋణపడివున్నది"

డాక్టరు రాజేంద్రప్రసాదు

"వారంరోజులుగా దేశాయి ఆరోగ్యస్థితినిగురించి ప్రకటింపబడిన వార్తలే మాకు నిరాశకలిగించాయి. అయినాఇట్టి విషాదపరిస్థితిలో ఆయన జీవయాత్ర చాలించవలసి వచ్చిందన్న విషయంనాకు చాలాసంతాపం కలిగిస్తున్నది"

డాక్టరు లతీఫ్

"శ్రీ దేశాయి రాజకీయములలో రాజీపడ్డతుల మీదనే ఎక్కువ అభిమానం పరిస్థిత క్లిష్టసమయంలో భారతదేశానికి ఇట్టివ్యక్తులే ముఖ్యానసరం"

శ్రీ కె. భాష్యంగారు

"దూరదృష్టిగల గొప్ప రాజనీతిజ్ఞుని మనంపోగొట్టుకొన్నాము. శ్రీ దేశాయి మాతృభూమిసేవకు తనజీవితాన్ని అంకితంచేశాడు. దేశనాయకులకు ఆయనసలహా అత్యంతావసరమైన ఈసమయంలో ఆయన స్వర్గస్థుడవడం మనదురదృష్టమే"

శ్రీ వి. వి. గిరిగారు

"బోసువీరుల డిఫెన్సు సందర్భంలో శ్రీ దేశాయి భారతదేశానికి దేశస్వాతంత్ర్యానికి ఒనర్చినకృషి మహత్తరమైనది, రాజనీతిజ్ఞుడగు ఈన్యాయవాది ఒనర్చిన ఘనకార్యములు పరిపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడుతుంది"

సర్ సి. పి. రామస్వామిఅయ్యర్

"అనేక భారత సంస్థానాధీశులు శ్రీ బూలాభాయి దేశాయి సలహాలను కోరుతుండేవారు. ఆరోగ్యం చెడిపోయిన మీదటకూడా ఆయన బోసువీరుల విచారణలో నాల్గొనడానికి ఒప్పుకున్నాడు. విచారణ సాగుతున్న సమయంలో శ్రీదేశాయికి శ్వాసకోశంలోకి పారిభవాయువునెక్కించి చికిత్స చేయవలసి వచ్చింది. దీనినిబట్టి ఆయనకార్యదీక్ష వ్రస్నుటంకాగలదు. అదే ఆయన జీవితంలో ఒకగొప్ప విశేషం"

శ్రీ హరికృష్ణ మెహతాబ్

"డిల్లీలో బోసువీరుల విచారణ సందర్భంలో శ్రీ దేశాయి వాదించి [illegible] నాడు. భారతంత్ర్యా

ప్రజల విప్లవాధికారాన్నిగురుంచి శ్రీ దేశాయిచేసిన విశదీకరణ విప్లవకారులకందరికి శిలాశాసనంగా వుండగలగు"

శ్రీ గోపీనాథ్ బార్డోలాయ్

"భారత సభోమండలంనుంచి ఒకఉజ్వలతార అస్తమించింది. దేశస్వాతంత్ర్యం విషయమై వాదించిన ఒకప్రముఖ న్యాయవాదిని భారతదేశం కోల్పోయింది"

పదాధికారులో సానుభూతి తీర్మానాలు

"శ్రీ భూలాభాయి దేశాయి మరణ సందర్భంలో పెరంబూరు వర్క్‌షాపులోని రైల్వేపనివారు సమావేశమై ఒక సానుభూతి తీర్మానంచేశారు"

"ప్రభుత్వ దేశీయ వైద్యపాఠశాల హాస్టల్‌లో తప్పని సరిగా వైద్యసంఘమువారు సమావేశమై శ్రీ దేశాయి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఒకతీర్మానంచేశారు"

పెప్సూచోల్ల హర్తాళ్

"శ్రీ భూలాభాయి దేశాయి మరణసందర్భంలో సిమ్లా, అహ్మదాబాదు, సూరత్, బొంబాయి, షిల్లంగ్ మున్నగు పలుప్రదేశాలలో హర్తాళం జరిగింది. దుకాణాలను, విద్యా సంస్థలను, మిల్లులను ఆరోజున మూసివేశారు"

పత్రికలు, నాయకులేగాకుండా పత్రికలయికూడా
దేశాయికొరకు విలపించాయి.

ఆంధ్రప్రభ సంపాదకీయం,

శ్రీ దేశాయి

అది లాల్ ఖిల్లా,

యావద్భారతదృష్టి సమస్త పంచదృష్టి ఆఖిల్లాపైనే కేంద్రీకృతమైవున్నది. దాస్యవిముక్తికొరి, స్వాతంత్ర్యసాధనను అభిలషించి, బ్రిటన్‌పై యుద్ధంచేసిన ముగ్గురు ఆజాద్ హింద్ ఫౌజు సైనికోద్యోగులను "రాజుపై యుద్ధప్రకటన" నేరానికి సైనిక న్యాయస్థానం విచారిస్తున్నది. అది ఆ ముగ్గురు సైనికోద్యోగుల విచారణకాక, తన విచారణేనని భావించింది. వారి పక్షాన వారి పక్షానన్యాయవాది పలికే ప్రతిపలుకు తనపక్షాన పలికేపలుకేనని నమ్మింది. అట్టిసమయంలో ఆసేనాన్యాయస్థానం ఆలాల్ ఖిల్లా. వాటితోపాటు యావద్భారతదేశం "పర పరిభుత్వంపై యుద్ధప్రకటన పరిపరిగతిత్రిజాతికి జన్మహక్కు" అనే మేఘగర్జనతో పరితిధ్వనించింది. తెప్పిదంజరిగిందని నసుగుడులేదు; దోషాన్నిమన్నించవచ్చునని వేడికోలులేదు; కారుణ్యం చూపమని కాళ్ళబేరంలేదు; "వీరు రాజుపై యుద్ధంచేసిన మాటనిజమే! యుద్ధంచేయడానికి వారికి హక్కులేదనడానికి వారెవరు? పరిణిభా విలసితమైన దేశభక్తిపూరితమైన ధీరోదాత్త పూర్వకమైన పరిశ్నతోనాటి థిల్లీకోట విచారణ—నాటిసె

ఘూల్, ధిలాన్, షా నవాజ్‌ల విచారణ—ఒక పరమసత్యం అంతస్తుకు ఒక పవిత్రసూత్రం అంతస్తుకు ఎత్తివేయబడింది. ఈ విధంగా ఆనాడు లాల్ ఖిల్లాలో మేఘగర్జన చేసినవ్యక్తి శ్రీ భూలాభాయ్ దేశాయ్. ఒక మేటివక్తను, ఒకసాటిలేని న్యాయవాదిని, ఒక అకళంక దేశభక్తుని, ఒక ప్రతిభాపూర్వక రాజనీతిజ్ఞుని ఈ మేఘగర్జనలో గుర్తించవచ్చు. అవక్క, అన్యాయవాది, ఆదేశభక్తుడు, ఆరాజనీతిజ్ఞుడు నేడుమనకికలేడు.

స్థూలదృష్టితో చూస్తే శ్రీ భూలాభాయ్ జీవితం సార్థకం గాంచినట్లే తోస్తుంది. సామాన్య కుటుంబంలో జన్మించి, అయన ఉన్నత పదవ్యగడించాడు. ఉపాధ్యాయ వృత్తినుంచి విరమించి, న్యాయవాదిగా ఎంతో రాణించాడు. హైకోర్టుజడ్జి పదవిని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ పదవిని నిర్లక్ష్యంచేయగల ప్రతిష్ఠను ఆర్జించుకున్నాడు. భారతజాతీయకార్యవర్గంలో (కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీలో) సభ్యుడైనాడు; ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడైనాడు. యావద్భారతకీర్తిని గడించుకున్నాడు. ఇంతకంటె ఎవరైనా ఏమి కోరగలరని తోచడం సహజం.

కాని స్వతంత్రభారతవర్ష ప్రభుత్వంలో న్యాయశాఖామంత్రి కాదగిననాయశాస్త్ర విశారదుడు, దేశభక్తి పావం కాదని వాదించవలసిన అగత్యం కలగలేదా?

అంతర్జాతీయ సమావేశాలలో భారతదేశ వైఖరిని వివరించవలసిన మహానక్క, అధికారసహితమైన ఢిల్లీ అసెంబ్లీలో అటువంటి [illegible] పట్టలేదా?

ఏ లండను లోనో, మాస్కో లోనో, వాషింగ్టన్ లోనో భారతప్రజల రాయబారిగా రాణించవలసిన రాజనీతిజ్ఞుడు, వె సాయి సర్టిఫై చేయగల ఫైనాన్సబిల్లును తోసిపుచ్చడిమనే వ్యర్థకార్యకలాపంతో పొద్దుపుచ్చవలసి రాలేదా?

మేధస్సు విస్తారడానికి, శక్తులు వికసించడానికి, దృక్పథం విశాలంకావడానికి, హృదయం పరిపక్వం కావడానికి, ప్రతిభ పరిదీప్తం కావడానికి అవకాశాలు లభించనిప్రస్తుత దాస్య భారతదేశంలో—ప్రస్తుత అభాగ్య భారతావనిలో—భగ్న మనోరథాలలో కన్ను మూసిన పెక్కుమంది మహనీయులలో శ్రీ బులాభాయ్ దేశాయ్ ఒకడు.

ఆయనజీవితచరిత్ర ఆశలుఫలించని—అవకాశాలు లభించని—వ్యక్తిత్వం పూర్తిగా వికసించని—ప్రతిభ బహుముఖంకా పరిఢవిల్లని—నేటి భారతజాతి చరిత్రే! శ్రీబూలాభాయ్ ఆత్మకు శాంతి పార్థనలనల్ల సిద్ధించబోదు; పారతంత్ర్య వినాశనంవల్లనే సిద్ధిస్తుంది.

ఆంధ్రపతిక సంపాదకీయం

ధన్య జీవి—దేశాయ్

ప్రసిద్ధ న్యాయవాది ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, ప్రఖ్యాత పార్లమెంటేరియన్ భూలాభాయ్ దేశాయిగారి మరణమువలన భారత జాతీయ రంగమున ఏర్పడిన లోటు తీరనిది. వారి న్యాయశాస్త్ర పాండిత్యము, రాజ్యాంగ నిషయముల వా

రికిగల పాండిత్య ప్రకర్ష అవసరమైయున్న ఈసమయమున వారు దివంగతులగుటవలన భారత దేశమునకు అపారనష్టము వాటిల్లి నదనుటకు సందేహములేదు. స్వతంత్రభారత దేశపు ప్రథమ ప్రధాని కాగల ప్రతిభాశాలి భూలాభాయి జీవన్మృదేశాయిగారని ప్రసిద్ధరచయిత జార్జ్ సంధర్ వ్రాసియుండెను. జాతీయ కాంగ్రెస్ పరిపథమముగ పార్లమెంటరీ కార్యక్రమమును అనుసరించినప్పుడు దేశాయిగారు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులుగ దేశమంతట సంచారముచేసి కాంగ్రెసును తిరుగున కేంద్రీశాసనసభకు అభ్యర్థుల నియమించి కాంగ్రెసుకు అఖండవిజయమును చేకూర్చెను. కేంద్రీశాసనసభయందు కాంగ్రెస్ పక్షనాయకులుగ నుండి, తన, తనపక్షపు పరితిష్ఠల నినుమడింపచేసెను. వ్యక్తిత్వార్థుల గౌరవాభిమానముల సైతముచూర గొనెను.

తన న్యాయశాస్త్ర పాండిత్యమును ధనార్జనకే గాక, జాతీయోద్యమ విజయసాధనకు ఎక్కువగ ఉపయోగించెను. 1928, 30 సంవత్సరములలో బార్డోలీ రైతులపక్షమున వాదించెను. 1945 లో భారతజాతీయ సైనికుల పక్షమునువహించి, ఇతరపనులన్నిటినీ వదలి, ఆరోగ్యమును సైతములక్ష్యపెట్టక, వసిచేసెను. పరిథమకేసు పరిపాకమైనప్పటినుండియు వారిఆరోగ్యము అంతతృప్తికరముగ లేకుండెను. కేసు సందర్భమున పిరాషా[illegible] పనిచేయుటవల్లనె వారి ఆరోగ్యము దెబ్బతినినది. నాటినుండివారు పూర్తిగ కోలుకొనలేదు. అయితే దేశాయిగారు తమ కృషిఫలితముల ప్రత్యక్షముగ చూడకలిగిరి. అఖ

రుర్రోజులలో ఎవరికొరకై తమ ఆరోగ్యమునుకూడ అలక్ష్యము చేసి, పనిచేసిరో ఆభారత జాతీయ సైనికులందరిపైగల కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకొనినది. నిర్బంధితులవిడుదల చేసినది. భూలాభాయ్‌గారి కృషి ఫలించినది. ధన్యజీవి దేశాయ్.

యీవిధంగా బూలాభాయి దేశాయి మరణానికి చింతిల్లుచూ అనేకమంది తమసంతాపాన్ని వెలిబుచ్చారు. తెలుగు పత్రికలేగాక, ఆంగ్లపత్రికలుకూడా తమవిచారాన్ని వెలిబుచ్చుచూ పెద్దపెద్ద సంపాదకీయాలు వ్రాశాయి.

దేశాయి ప్రతిభ.

బూలాభాయి ఒక్కన్యాయవాదిగానేగాక స్వాతంత్ర్య యోధుడుగాకూడా ఖ్యాతిగాంచగల్గెను. 'స్వతంత్రభారతదేశపు ప్రథమప్రధానికాగల ప్రతిభాశాలి బూలాభాయి జీవన్మీదేశాయిగారని' ప్రసిద్ధరచయిత జాక్‌గంథర్ వ్రాసియుండెను.

జాతీయకాంగ్రెసు ప్రప్రథమముగా పార్లమెంటరీ కార్యక్రమమును అనుసరించినప్పుడు దేశాయిగారు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులుగా దేశమంతటా సంచారముచేసి కాంగ్రెసు తరపున కేంద్రశాసనసభకు శాసనసభ్యులను నియమించి కాంగ్రెసుకు అఖండవిజయమును చేకూర్చెను.

ముగింపు.

లండనులో చర్చిలు ప్రభుత్వంపోయి లేబరు ప్రభుత్వం రాగానే పార్లమెంటరీ రాయబారులుకొందరు భారతదేశము

పర్యటనముగావించి దేశదుస్థితినిచూచి, తమదేశంలో చెప్పి, తర్వాత లేబరుప్రభుత్వం భారతదేశ ప్రతిష్టంభనా పరిష్కారానికిగాను ముగ్గురుమంత్రులను భారతదేశం పంపింది. ఆ ముగ్గురుమంత్రులు భారతజాతీయ నాయకులతో సంప్రదించి తుదకు పరిష్కారప్రయత్నం గావించుటకు జిన్నా, గాంధీ, కాంగ్రెసునాయకులను సిమ్లాకు ఆహ్వానించి సంప్రదింపులు జరుపుచుండెను. సంప్రదింపులు ఆశాజనకంగానే కనిపిస్తున్నవని నాయకులంతా తలుస్తున్నసమయంలో, కొందటిమారు యిట్టి సిమ్లా సమావేశానికి మూలకారకుడైన బూలాభాయిదేశాయి మరణవార్త నాయకుల చెవినిబడింది. సిమ్లా సభలోనుండేప్రతివ్యక్తికి కొందటి సిమ్లా సభాకార్యకలాపాలున్నూ, బూలాభాయి దేశాయిగారున్నూ, జ్ఞప్తికివచ్చారు. నిజంగా బూలాభాయి జీవాంజీదేశాయి ధన్యజీవి. ఆతనిఆత్మకు శాంతి కల్గుగాక!

సమాప్తము.